అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 01 అక్టోబర్ 2022 పేజీలు : 04

క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాతే ఈక్రాప్ చేయండి-జిల్లా కలెక్టర్

క్షేత్రస్థాయిలో ఈ క్రాప్ బుకింగ్ పరిశీలిస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్, వ్యవసాయ శాఖ జెడి సుబ్బారావు తదితరులు

పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించిన తరువాతనే ఈ క్రాప్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం పుట్టపర్తి మండల పరిధిలోని గోకులం రోడ్డులో ఉన్న నారాయణ స్వామి రైతువరిపంట సాగు చేసిన పంట పొలాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పుట్టపర్తి గ్రామీణ పరిధిలోని గ్రామంలో సాగు భూమి విస్తీర్ణం, రైతుల సంఖ్య, పంటల పరిస్థితి, ఈ క్రాప్ నమోదుపై ఆరా తీశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వేసిన ప్రతి పంటకు ఈ క్రాప్ చేయాలని సూచించారు. గ్రామంలో పని చేసే విఆర్ఓలు, వ్యవసాయ సిబ్బందికి ఆ గ్రామంలో పండే పంటలు, రైతుల పరిస్థితిపై అవగాహన ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు మాత్రమే గ్రామంపై సంపూర్ణ అవగాహన ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం బ్రాహ్మణపల్లిలో వేరుశనగ పంట వేసుకున్న మల్లికార్జున పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ క్రాప్ యాప్ నందు నమోదు ప్రక్రియను ఈ రోజు రాత్రి 12 గంటలలోపు 100 శాతం ఎలాంటి తప్పులు లేకుడా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎనుములపల్లి గ్రామంలోని రైతుభరోసా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతలుకు అవసరమైన ఎరువులు, పురుగుల మందులు, విత్తనాలు రైతుభరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతు భరోసా కేంద్రాల నుండి రైతులకు పంటల సాగుకు సంబంధించి అవసరమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు. అనంతరం పుట్టపర్తి తహశీల్దార్ కార్యాలయంను సందర్శించి రికార్డుల రూము, సిబ్బందికి కేటాయించిన గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, తహశీల్దార్ భాస్కర్‌నారాయణ, ఎఓ బ్రహ్మ, వ్యవసాయ విస్తరణ అధికారి ఆనంద్ నాయక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సైబర్ అలర్ట్.. ఎస్పీ పకీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

దసరా పండుగని లేదా ఏదైనా వేడక కోసమై ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసే అలవాటు ఉందా అయితే మీరు సైబర్ నేరగాళ్ల భారిన పడే అవకాశం ఉంది జాగత్రగా ఉండాలని ఒకప్రకటన ద్వారా ప్రజలను హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు పర్వదినాలు, వేడుకలను పురస్కరించుకుని ఈ కామర్స్ సంస్థ ఇచ్చే రాయితీలను ఎరగా చూపి వ్యక్తుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి సైబర్ నేరగాళ్లకు పాల్పడుతున్నారన్నారు. ఈ తరహా మోసంతో సైబర్ నేరగాళ్లు పండగలను, ఇతర వేడుకలను టార్గెట్ చేసుకుని మోసాలక ఒడిగడుతున్నారన్నారు. సైబర్ నేరగాళ్లు ఒరిజినల్ వెబ్ సైట్స్‌లను పోలి ఉండే నకిలీ వెబ్‌సైట్స్‌లలో దుస్తులు, గృహోపకరణాలపై భారీగా రాయితీలను ప్రటిసున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్కడ కూడా మీ వ్యక్తిగత వివరా లు, బా ్యంకు వివరాలు నమోదు చేయకండని, ఇటువంటి రాయితీ లను ప్రకటిస్తూ సెల్‌ఫోన్‌కు వచ్చే మెసేజ్, కాల్స్‌తో జాగ్రత్తగా ఉండాలని తెలియజే శారు. ఎవరైనా ఈ విధంగా మోసపోతే వెబ్‌సైట్‌లోగాని లేదా 1930కు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ పకీరప్ప కాగినెల్లి విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబుతో "దుర్గం" నాయకుల ఏకాంత చర్చలు

- అందరినోట ఒకటే మాట-ఇన్‌చార్జితో కలసి పనిచేయలేము - స్థానికుల్లో ఎవరికి టిక్కెట్టు ఇచ్చినా గెలిపించుకుని వస్తాము.

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఉమామహేశ్వరనాయుడు, వ్యతిరేక వర్గంలోని మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి, మోరేపల్లి మల్లికార్జున, కరణం రామ్మోహన్ చౌదరిలతో పార్టీ అధినేత చంద్రబాబునాయుడుతో విజయవాడలో శుక్రవారం విడి,విడిగా సాగిన ఏకాంత చర్చలు ముగిశాయి. గత మూడేళ్లుగా ఇరువర్గాలకు మద్య సాగుతున్న వర్గపోరుకు పరిష్కారం తుదిదశకు చేరుకున్నట్లు పార్టీలో చర్చసాగుతోంది. పార్టీ అధిష్టానం గౌరవసభలు, బాదుడే-భాదుడు, ఇతర అంధోళనా కార్యక్రమాలను ఇన్‌చార్జి ఒకవైపు, వ్యతిరేకవర్గం మరోవైపు పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రూపు రాజకీయాలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవల స్టీరింగ్ కమిటీ ఇరువర్గాల వాదనలు విని, అధినేతకు నివేదికలు అందజేసారు. అనంతరం సెప్టెంబర్-22వ తేదిన ఇన్‌చార్జులతో సమీక్షా సమావేశానంతరం కళ్యాణదుర్గం ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడుతో అధినేత చంద్రబాబు ఏకాంత చర్చలు జరిపిన విషయం తెలిసిందే. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు కాలువ శ్రీనివాసులుతోనూ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఏకాంత చర్చలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో చివరగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఇన్‌చార్జి వ్యతిరేక వర్గంలోని ముగ్గురు నాయకులు శుక్రవారం చంద్రబాబుతో ఏకాంత చర్చలు జరిపిన సందర్భంలో అందరినోటా ఒకటే మాటగా ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడుతో కలసి పనిచేసేది లేదని ఖరాఖండిగా తేల్చి చెప్పినట్లు సమాచారం, స్థానికుల్లో పార్టీ కోసం పనిచేసిన వారిలో ఎవరికి టిక్కెట్టు ఇచ్చినా గెలిపించుకుని వచ్చే బాధ్యతలను స్వీకరిస్తామని అధినేతకు చెప్పినట్లు సమాచారం.అధినేతతో ఏకాంతంగా చర్చలు జరిపిన సందర్భంలో ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడును ఎందుకు వ్యతిరేకిస్తున్నారో.. మూడేళ్లుగా సాగిన రాజకీయ విభేదాల కారణాలన్నీ

చంద్రబాబుతో మాజీ ఎమ్మెల్యే ఉన్నం చర్చలు జరుపుతున్న దృశ్యం



చంద్రబాబుతో ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు చర్చిస్తున్న దృశ్యం(ఫైల్)

కూలంకుషంగా వివరించగా, అధినేత చంద్రబాబు ట్యాబ్‌లో ఉన్న వివరాలు పరిశీలిస్తూనే అన్నింటినీ ప్రశాంతంగా విన్నట్లు సమాచారం.ఒకదశలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పోటీ చేసేందుకు రావాలని అధినేత చంద్రబాబు, లోకేశ్‌బాబులను అహ్వానించినట్లు సమాచారం. మరి అధినేత చంద్రబాబునాయుడు తీసుకునే నిర్ణయంపైనే కళ్యాణదుర్గంలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఇప్పటికే ప్రత్యర్థి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహంలో గడప,గడపకు ప్రభుత్వ కార్యక్రమం పేరుతో ఇంటింటికీ వెళుతున్న నేపథ్యంలో రాజకీయం వేడెక్కి ఉంటోంది. కళ్యాణదుర్గంలో టిడిపి మంచి పట్టుందని పేరున్న నేపథ్యంలో పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఈ ప్రాంత తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. ఇరువర్గాల మద్య విభేదాలకు కారణమైన చర్చలు ముగిసిన నేపథ్యంలో అధినేత చంద్రబాబునాయుడు ఏ నిర్ణయం తీసుకుంటారో.. .. వేచి చూడాల్సిందే..

రూ2.17 కోట్లతో అభివృద్ధి పనులు

- ప్రారంభించిన ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాపు

రాయదుర్గం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త)

రాయదుర్గం పట్టణంలో రూ. 2.17 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకై శుక్రవారం రాయదుర ం ఎమ ్మెల్యే ప్రభుత్వ విఫ్ కాపు రామచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా 14 వార్డులో భంభం స్వామి గుడి, జెఆర్ఎస్ కాలనీ, కోతిగుట్ట వద్ద రూ. 80 లక్షలు, 11 వ వార్డులో రూ. 10లక్షలు, 10వార్డులో రూ.40లక్షలు, శ్రీ వేణుగోపాల స్వామి గుడి వద్ద రూ. 2.30 లక్షలతో సిసి రోడ్లను ప్రారంభించారు. కూరగాయల మార్కెట్ సముదాయం వద్ద ఏ.బి. బ్లాకులలో రూ. 74 లక్షలు వ్యవయంతో 32 కాంప్లెక్స్ భవనాలను పూర్తి చేసి ప్రారంభించారు. అలాగే టీటీడీ అభివృద్ధి మండలి ద్వారా రూ. 11 లక్షలు ఖర్చుచేసి శ్రీప్రసన్న వెంకట రమణస్వామి గుడి చుట్టూ నాలుగు మూడు వీధుల్లో సీసీ రోడ పనులకు పూజనిర్వహించి ప్రారంభిం చారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ వైఎస్ చైర్మన్లు , మునిసిపల్ డీఈ రామ్మూర్తి, రైతు విభాగ కార్యదర్శి గౌని ఉపేంద్ర, మునిసిపల్ వార్డు కౌన్సిలర్లు మునిసిపల్ కోఆప్షన్ మెంబర్లు, కాంట్రాక్టర్లు, వార్డు ఇంచార్జిలు, పోరాళ్ళ శివ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకం

- జగన్ నాయకత్వంలో మూడేళ్లుగా సుపరిపాలన

- 17వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శంకర్ నారాయణ

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే శంకర్ నారాయణ

పెనుకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయత్వంలో మూడేళ్లుగా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారయాణ తెలిపారు. శుక్రవారం నగరంలోని 17వ వార్డు పరిధిలోని న్యూ కలనీ రాజేశ్వరి కాలనీ, మహాదేవపల్లిలో కౌన్సిలర్ రామాంజినేయులుతో క లిసి గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. సంక్షేమ పథకాల లబ్దిని వివరిస్తూ స్థానికంగా నెలకొన్న సమస్యలను నేరుగా ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట్ల రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి సచివాలయ స్బిబంది, నగర పంచాయితీ అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మూడేళ్లుగా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ అందించిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్న పరిస్థితి ఉందన్నారు. కొన్ని చోట్ల సాంకేతిక సమస్యలతో పథకాలు అందరకపోతే వాటిని సరిదిద్ది అందించే ప్రక్రియ చేపడుతున్నామన్నారు. అక్టోబర్ 1వ తేది నుంచి పేద కుటుంబాల్లోని వారికి వివాహ ఖర్చుల కోసం కళ్యాణమస్తు, షాదీతోఫా పథకాలు ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ మొత్తాన్ని పెంచుతున్నామన్నారు. జనవరి నుంచి పింఛన్ రూ.2750 అందించనున్నట్లు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం సందర్భంగా తమ దృష్టికి వస్తున్న సమస్యల పరిష్కారం కోసం ప్రతి సచివాలయ పరిధిలో రూ.20లక్షలతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధిని సమానంగా తీసుకెళ్తామన్నారు. పెనుకొండ నగర పంచాయితీని సుందరంగా తీర్చి దిద్దడమే తమ లక్ష్యమని, కౌన్సిలర్లు, అధికార యంత్రాంగం సమిష్టి కృషితో ముందుకెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు, ఎంపిపి గీతారామ్మోహన్‌రెడ్డి, నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, జయశంకర్‌రెడ్డి, మండల కన్వీనర్ నాగలూరు బాబు, పట్టణ కన్వీనర్ బోయ నరసింహులు, నగర పంచాయితీ కమిషనర్ వంశీకృష్ణ, భార్గవ్, ఎంపిడిఓ శివ శంకరప్ప, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, బోయబాబు, శ్రీరాములు సచివాలయ సిబ్బంది, వైసీపీ నేతలు, కార్యకర్తలు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

మీరు గెలిపించిన బిడ్డగా కష్టపడుతున్నా..!

- మన పార్టీ వచ్చిన తర్వాత ఎక్కడా గొడవల్లేవ్, కక్షల్లేవ్, కార్పణ్యాలు లేవ్

- పరిటాల కుటుంబం అభివృద్ధి చెందడం కాదు.. ప్రజలు అభివృద్ధి చెందాలి

- ఐదెకరాల నుంచి వెయ్యి ఎకరాలకు ఎదిగి అదే అభివృద్ధి అనుకుంటున్నారు

- 25 ఏళ్లుగా మోసగించారు..మళ్లీమోసం చేసేందుకు వస్తారు పారా హుషార్ ప్రజలారా..

- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

మహిళలకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఉచిత బోర్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రామగిరి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మీరు గెలిపించిన బిడ్డగా మూడున్నరేళ్లుగా ఎంతో కష్టపడుతున్నా, నియోజకవర్గంలోని 25 ఏళ్ల గత పాలకుల పరిపాలన చూడండి, ఈ మూడేళ్లలో తన పరిపాలన చూడండి అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కనగానపల్లి, రామగిరి మండలాల్లో వైఎస్ఆర్ చేయూత కార్యక్రమంను ఏర్పాటు చేశారు. జడ్పి చైర్మన్‌బోయ గిరిజమ్మతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరిటాల కుటుంబం రామగిరి బంగారు గనులు మూయిస్తే నేను తెరిపిస్తున్నా.. పేరూరు డ్యాంకు నీళ్ల ఎందుకిస్తామన్నారు. 800 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని పనులు ప్రారంభించకుండానే కోట్లరూపాయలు అడ్వాన్స్‌గా తీసుకున్నారు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత కాణి ఖర్చు లేకుండా ప్రభుత్వం నుంచి రూపాయి తీసుకోకుండా రైతుల సహకారంతో వరుసగా మూడేళ్లుగా డ్యాంకు నీళ్లు తీసుకొస్తున్నాం. వారి హయాంలో అనంతపురం చుట్టూ ఉన్న చెరువుల నుంచి మట్టిని తరలిస్తే మేము ఆ చెరువులన్నీ నీటితో నింపాం. 600 ఓట్లు ఉండే గంగలకుంటలో 500 ఓట్లు టిడిపికి వేసినా ఎప్పుడూ లేని విధంగా గంగలకుంట చెరువును మూడేళ్లుగా నింపుతున్నాం. బోగినేపల్లి చెక్ డ్యాంకు నీళ్లు తీసుకుపోయి 3వేలెకరాల పేరూరు దిగువ ఆయకట్టుకు నీళ్లస్తున్నాం అన్నారు. నాసొంత నిధులు 10కోట్లతో 5వేల బోర్లు ఉచితంగా వేస్తున్నాం అన్నారు. ఎన్నికల్లోపు రెండు రిజార్వయర్లు పూర్తి చేస్తాం. మన పార్టీ వచ్చిన తర్వాత నియోజకవర్గంలో ఎక్కడా గొడవల్లేకుండా, కక్షలు లేకుండా, కార్పణ్యాలు లేకుండా ప్రశాంతంగా ఉందన్నారు.

వెయ్యి ఎకరాలకు ఎదగడం అభివృద్ధా..?

కులాల గురించిమాట్లాడే వాళ్లు 25 ఏళ్లుగా ఏమి అభివృద్ధి చేశారు. అభివృద్ధి అంటే పరిటాల కుటుంబం అభివృద్ధి చెందడం కాదు. 5 ఎకరాల నుంచి వెయ్యిఎకరాలకు ఎదిగి అదే అభివృద్ధి అనుకుంటున్నారు. అధికాదు రైతులు,మహిళల, ప్రజల అభివృద్ధికి ఏం చేశారో చెప్పండి. మీ హయాంలో ఏదైనా మేలు చేసి ఉంటే అదిచెప్పుకోండి. మేము ఈ ఐదేళ్లలో చేసిన మేలును చెప్పుకుని ఓట్లు అడుగుతాం అన్నారు. 25 ఏళ్లుగామోసగించిన వారు మళ్లీ మోసం చేసేందుకు వస్తారు పారాహుషార్ ప్రజలారా.. అన్నారు.

మహిళల మొహాల్లో ఆనందం..!

జగనన్న నెలకో పథకం అమలు చేస్తూ మహిళల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమా చేస్తుండడంతో వారి మొహాల్లో ఆనందం కనిపిస్తోంది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన బటన్ నొక్కడం మీ ఖాతాల్లో డబ్బులు పడడం జరుగుతోందన్నారు. ఇప్పటికీ లక్ష75వేల కోట్లు జమా చేశారన్నారు. చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా పనిచేసినా ఎప్పుడూ ఇలాంటి పథకాల గురించి ఆలోచించలేదన్నారు. చంద్రాబు నాయుడు ఐదేళ్ల కాలంలో 50వేల కోట్లు మాత్రమే సంక్షేమ పతకాల కోసం ఖర్చు చేశారు. ఈ మూడేళ్లలోనే దాదాపు 2లక్షలకోట్లు వివిధ పథకాల ద్వారా మహిళలకు అందించామన్నారు.

ఉచిత బోర్లు ప్రారంభం.. :

కనగానపల్లిమండలం కోనాపురం గ్రామంలో రైతు పెద్దన్న తోటలో, రామగిరి మండలం పోలేపల్లి గ్రామంలో తలారి రాజు తోటలో ఉచిత బోర్లను ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభించారు. ప్రమాద వశాత్తు మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి మంజూరైన బాలల భీమా చెక్కును అందజేశారు. కనగానపల్లి మండలం ముక్తాపురం గ్రామానికి చెందిన 6వ తరగతి విద్యార్థి నందమోహన్‌రెడ్డి ఇటీవల ఈతకు వెళికల ప్రమాద వశాత్తు చెరువులోమునిగి చనిపోయాడు. నందమోహన్‌రెడ్డి మామిళ్లపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్నాడు. విద్యార్థి కుటుంబానికి బాలల భీమా కింద 25వేల రూపాయలు మంజైరైంది. దీనికి ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆత్మకూరు-పి,యాలేరు రోడ్డుకు ఇరువైపులా ముళ్లచెట్లు తొలగింపు

- సామాజిక సేవ వైపు దృష్టి సాగిస్తున్న వైసీపీ నేత...! - యన్నం ఆంథోనిరెడ్డి

వైఎస్ఆర్ నాయకుడు ఆంథోనిరెడ్డి

ఆత్మకూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిదుతూ. అభివృద్ధి,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వేలుతున్నారని, ముఖ్యమంత్రి, అలోచన విధానాన్నికి,రాప్తాడు ఎంఎల్ఎ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అలోచన విధానాన్నికి అనుగుణంగా మేము ప్రజాభివృద్ధికి పాటుపడుతున్నామని పి.యాలేరు గ్రామ వైఎస్ఆర్ నాయకుడు వై.ఆంథోనిరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు మండలంలోని పి.యాలేరు నుండి ఆత్మకూరు వరుకు వున్న రహదారికి ఇరువైపుల ఎప్పుగా పెరిగిన ముళ్లచెట్లును జెసిబితో తొలగింపు కార్యక్రమాన్ని శుక్రవారం ఆంథోనిరెడ్డి శ్రీకారం చుట్టారు.ఆత్మకూరు నుండి కూడేరుకు వెళ్లే రహదారికి ఇరువైపుల కంపచెట్లు ఎప్పుగా పెరగడం కారణంగా వాహనదారులు రాకపోకలు సాగించడానికి అసౌకర్యంగా మారగా,వివిధ గ్రామాలకు ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు,కూలీ పనులుకు ఆటోలో వెళ్లతున్న కూలీలకు ప్రమాదాలు సంభవించి వారి ప్రాణాలకు ముప్పువాటిలే ప్రమాదం

రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్లుచెట్లును తొలగిస్తున్న జెసిబి

ఉందని గ్రహించిన ఆంథోనిరెడ్డి జెసిబితో ముళ్లుచెట్లు తొలగించారు. ఇదే క్రమంలో దశరా శరన్నవరాత్రులు పురస్కారించుకొని పి.యాలేరు గ్రామంలో దుర్గామాత అమ్మవారిని ఏర్పాటుచేసి,అమ్మవారిని రోజువారిగా ప్రత్యేక అలంకరణలు చేయించి,పూజలు నిర్వహిస్తున్నారు.గ్రామ మెత్తం విద్యుత్ దీపాలతో అలంకరించారు.నిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస్యలును తెలుసుకుంటునే వాటి పరిష్కారానికి కృషిచేస్తు ప్రజానాయకుడిగా గుర్తింపు పొందుతున్నాడు.ప్రభుత్వం చేప్పటుతున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూనే తన వంతుగా సేవా కార్యక్రమంలో భాగంగా చేయూత అందిస్తూన్నారు.ముఖ్యమంత్రి,ఎంఎల్ఎ ప్రకాష్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి మంత్రమృద్దలై వారి అలోచన విధానాన్ని ప్రజలకు తెలియపరుస్తూనే ఎంఎల్ఎ ప్రకాష్‌రెడ్డి అడుగుజాడుల్లో గ్రామాభివృద్ధికి కృషిచేస్తాన్నారు. ముళ్లుచెట్లు తొలగించడంతో వాహనదారులు ఆంథోనిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డి

- ప్రకటించిన పిడిఎఫ్ పక్ష ఉపనేత కెఎస్.లక్ష్మణరావు

అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు డాక్టర్ పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను పిడిఎఫ్ అభ్యర్థులుగా పిడిఎఫ్ (ప్రొగ్రసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్) పక్ష ఉపనాయకులు కెఎస్.లక్ష్మణరావు ప్రకటి ంచారు. అనంతపురం నగరంలోని కనకదాసు కళ్యాణ మండపంలో అభ్య ర్థుల పరిచయ కార్యక్రమం జరిగింది. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయా నంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అభ్యుదయ, ప్రజా సంఘాలు, ఉపా ధ్యాయ, సామాజిక తరగతులకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెఎస్.లక్ష్మణరావుపై ఇద్దరి పేర్లను ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనమండలి ఏర్పాటైన తరువాత ప్రజాస్వామిక గొంతుకలుండాలన్న ఉద్దేశ్యంతో పిడి ఎఫ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని 3వ తరువున ప్రజా సమస్య లను మండలిలో వినిపించడం జరుగుతోందన్నారు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల్లో ఈ ఇద్దరు అభ్యర్థులను గెలిపించుకోవడం ఎంతో అవసరమని చెప్పారు. శాసనసభలో ఇప్పుడు వ్యక్తిగత దూషణలు తప్ప ప్రజా సమస్య లను అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యులుచర్చించే పరిస్థితు లేకుండా ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. పిడిఎఫ్ఎమ్మెల్సీలు ఒక్కటే ప్రజా సమస్యలను మం డలిలో గట్టిగా వినిపించడం జరుగుతోంద న్నారు. అందుకే రాయలసీమ పశ్చి మ నియోజకవర్గానికి నాగరాజు, కత్తి నరసింహ్మారెడ్డిలను గెలిపించాలని కోరారు.

ఐక్యతనుచాటుతున్న పిడిఎఫ్ నేతలు

సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎంఎ.గఫూర్ మాట్లాడుతూ.. సిఐటియు తరుపున ఇద్దరు అభ్యర్థులకు మద్దతు తెలుపుతు న్నామని చెప్పారు. వారి విజయానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని పేర్కొన్నారు. అధికార, ధర, బలంతో గెలిచేందుకు కొంతమంది ప్రయత్నాలుచేస్తున్నారని తెలిపారు. పిడిఎఫ్ అభ్యర్థులకున్నది ప్రజా బలమన్నారు. కావున వీరి విజ యానికి సమిష్టిగా పనిచేయాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. పిడిఎఫ్ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకుంటూ డాక్టర్ పోతులనాగరాజు ప్రజా సమస్యల పరి ష్కారానికి అహర్నిశలు పనిచేస్తున్న సీనియర్ పిడిఎఫ్ నాయకుల మార్గ దర్శకాలకు అనుగుణంగా తాను నడుచుకోవడం జరుగుతు ందని పోతులనాగరాజు పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు అనేకమున్నాయన్నారు. వీటి పరిష్కారం కోరుతూ పోరాటాలు నిర్వహించే వారి పట్ల ప్రభుత్వం నిర్బంధం విధిస్తో ందన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ శాఖల్లో అనేక ఉద్యోగాలు ఖాళీగానున్నాయని తెలిపారు. వీటిని మూడు న్నరేళ్లుగా భర్తీ చేయలేదన్నారు. వెనుకబడిన ప్రాంతాల సమస్యలను పట్టించుకోవడం లేదని చెప్పారు. తమ అభ్యర్థిత్వానికి మద్దతు తెలుపుతున్న ఉపాధ్యాయ, ఉద్యోగ కార్మిక ప్రజా సంఘాలన్నింటికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర సహా అధ్యక్షులు సురేష్, కార్యదర్శి లక్ష్మణరాజు, కార్యదర్శి లింగన్న, ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మ న్న,జిల్లా నాయకులు సూర్యుడు, సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగమణి, ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్; సిఐటియు నాయకులు వి.రాంభూపాల్, డా.వీరభద్రయ్య, డా.సురేష్, ఎఐటియు నాయకులు సి.జాఫర్, ఉద్యోగుల సంఘాల నాయకులు నాగభూషణ, చింతన్న, ఆనంద్, నారాయ ణనాయక్, న్యాయవాదులు పుల్లయ్య, శ్రీనివాస్, ఓబులేసు, రామాంజినేయులు, సూ ర్యుడు, రమణరెడ్డి, ఐద్వా రాష్ట్ర నాయకులు సావిత్రి, రాజేశ్వరి, ప్రగతి శీల మహిళా సంఘం పద్మావతి, జనవిజ్ఞాన వేదిక నాయకులు పాల్గొన్నారు.

02ATP27.qxd:02ATP27.qxd 01/10/22 10:39 PM Page 1

ఆయా పోస్టు పేద కుటుంబంకు అండ

అంగన్వాడి ఆయాగా ధృవీకరణ పత్రం అందుకుంటున్న భవాని

డి.హిరేహాళ్ సెప్టెంబరు 30 ప్రభాతవార్త : రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పులకుర్తి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం భవానికి అంగన్వాడీ ఆయా పోస్టు ఇప్పించి ఆర్థికంగా ఆదకున్నారిన వైకాపా నాయకులు చంద్రశేఖర్, హెచ్.కె.హనుమంతరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండలం పులకుర్తి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త ద్రాక్షణమ్మతో కలసి వారు ఆయా నియామక పత్రంను అభ్యర్థికి అందించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్ర సిఎం జగన్‌మోహ న్‌రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా పరంగా ఇలా అన్ని రంగాలందు అభివృద్ధి చెందుతున్నారన్నారు. నిరు పేద కుటుంబంకు చెందిన ఆమెకు ఎంపీపీ పవిత్ర, జెడ్పీటీసీ హసీనాబాను, ఎంపీటీసీ శివలింగప్ప, గ్రామానికి చెందిన పలువురు నాయకులు మద్దతు తెలుపడం ఆశాజనకమని వారు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంకు వచ్చే చిన్నారుల ఆలన, పాలన సక్రమంగా చూసుకుంటు పిల్లలకు అన్ని సౌకర్యాలు చేయాలని ఆయాగా నియామకమైన ఆమెకు సూచించారు. ఇందులో ఉపసర్పంచు లక్ష్మన్న, మాజీ సర్పంచు శ్రీరంగారెడ్డి, వైకాపా నాయకుడు కాలువ తిమ్మారెడ్డి, పరందామ, చక్రవర్తి పాల్గొన్నారు.

వంద శాతం లబ్ది చేకూరాలి

సచివాలయ సిబ్బందితో సర్పంచు సుదర్శన్‌రెడ్డి సమావేశం

డి.హిరేహాళ్ సెప్టెంబరు 30 ప్రభాతవార్త : గ్రామ సచివాలయం ద్వారా లబ్ది దారులకు వంద శాతం లబ్ది చేకూరాలని ఆస్థాయిలో సిబ్బంది విధులు నిరవే ర్తించాలని సోములాపురం గ్రామ సర్పంచు యు.సుదర్శన్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండలం సోమలాపురం గ్రామ సచివాలయం నూతన భవనంలో ఆయన విఆర్‌వో రఘునాథ్, కార్యదర్శి బి.రాజు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయంకు పలు రకాల పనులపై వచ్చి ప్రతి వ్యక్తికి న్యాయం జరగాలని పేదలు, ధనికులు, భూస్వాములు, కుల, మత అన్న తారతమ్యం లేకుండ అర్హులందరికి విధిగా పనులుచేసి పంపాలని సచివాలయ సిబ్బందికి తెలిపారు. పరిష్కారం పనులు ఏ వైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే తాను మన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి క్లిష్టమైన సమస్యల పరిష్కారం చేద్దామని ఆయన వారికి తెలిపారు. గ్రామంలో అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని అర్హుల్లో ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందక పోయినా ఆ బాధ్యత వలంటీర్లదేనని ఎలాంటి తప్పిదాలకు తావివ్వ కుండ జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు.అనంతరం ఆయన తన సతీమణి సుధమ్మ తో కలసి కార్యదర్శి, విఆర్వో, సచివాలయ సిబ్బంది, వలంటీర్లను సన్మానించారు. అనంతరం సిబ్బంది, వలంటీర్లు సర్పంచు దంపతులతో కలసి నూతన భవనంలో కేక్ కటిచేసి అనంతరం సర్పంచు దంపతులను సన్మానించారు.

నూతన సచివాలయంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం వైద్య-శిబిరానికి విశేష స్పందన

లేపాక్షి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : మండలంలోని కంచిస ముద్రం పంచాయతీ మామిడిమాకులపల్లి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం (మొబైల్ ఆరోగ్యరథం) వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకుని ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం ద్వారా ఆరోగ్య వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య వైద్యసేవలు అందించడం హర్షించతగ్గ విషయమని ప్రజలు పేర్కొంటున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మామిడిమాకులపల్లి గ్రామంలో ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం వైద్యశిబిరం ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ఆదేశ్‌బాబు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు జ్వరాలు, ఒళ్లునొప్పులు, జలుబు, తదితర సాధారణ జబ్బులకు సంబంధించి 80 మందికి వైద్యపరీక్షలు అందించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిసి సెల్ అధ్యక్షులు రవి, నాయకులు సోము, శివప్ప, తదితరులు పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు హాజరైన దృశ్యం

బాలాత్రిపురసుందరి అలంకారంలో దుర్గాదేవి

శ్రీబాలాత్రిపురసుందరి అలంకరణలో దుర్గాదేవి

లేపాక్షి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : పర్యాటక కేంద్రమైన లేపాక్షిలో వెలసిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీబాలాత్రిపురసుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాసులు అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి విశేషంగా పూజలు నిర్వహించారు. ఆంధ్ర, కర్నాటక నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం లేపాక్షికి చెందిన రామచంద్రరావు, ఉమా దంపతులు భక్తులకు అన్నదాన ం నిర్వహించారు.

శ్రీ ధనలక్ష్మిగా దర్శనమిచ్చిన శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవారు

శ్రీ ధనలక్ష్మిగా దర్శనమిచ్చిన శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవారు

శ్రీ లలిత త్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన శ్రీ దుర్గా భవాని అమ్మవారు

ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుద్ధ పంచమి శుక్రవారం అమ్మవార్లు వివిద రూపాల్లో భక్తులకు దర్శనమివ్వగా అమ్మవార్ల దివ్యమంగళ రూపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో స్వయంభూవుగా వెలసిన శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవారు శ్రీ ధనలక్ష్మిగా దర్శనమిచ్చారు. పట్టణంలోని స్థానిక శ్రీ దుర్గాభవాని ఆలయంలో అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరిగా దర్శనమివ్వగా శ్రీ ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా, శ్రీ ఈశ్వరమ్మ ఆలయంలో అమ్మవారు శ్రీ మహాలక్ష్మిగా దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవార్లకు ఒడి బియ్యం సమర్పించారు. ఆయా ఆలయాల్లో రోజువారి కార్యక్రమాలు కొనసాగాయి.

అన్నపూర్ణేశ్వరి అలంకరణలో గాయత్రిదేవి


వివిధ రూపాల్లో దర్శనమిస్తున్న అమ్మవారు

హిందూపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని నానెప్పనగర్‌లో వెలసిన శ్రీగాయత్రిదేవి ఆలయంలో గాయత్రిమాత అన్నపూర్ణేశ్వరిగా కొలువుదీరారు. అదేవిధంగా శ్రీవాసవిమాత మాంగళ్యగౌరి అలంకరణలో దర్శనమిచ్చారు. అలాగే ముదిరెడ్డిపల్లిలోని విజయనగర్‌కాలనీ లోని చౌడేశ్వరిదేవి ధనలక్ష్మి అలంకరణలో కొలువుదీరారు. రేణుకా యల్లమ్మ అమ్మవారు కోల్హాపురం మహాలక్ష్మీగా అలంకరించారు. ఐదవ రోజు పట్టణంలోని అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అధైర్యపడకండి అండగా ఉంటాం

సజ్జలతో మాట్లాడుతున్న మారుతిరెడ్డి సతీమణి

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : అధైర్యపడకుండా ధైర్యంగా వుండాలని తామంతా అండగా వుంటామని ప్రభుత్వ ముఖ్యసలహాదారుడు సజ్జల రామకృష్ణరెడ్డి హిందూపురం వైకాపా కౌన్సిలర్ మారుతిరెడ్డి సతీమణికి భరోసా కల్పించారు. జడ్జిలపై సోషియల్ మీడియాలో పోస్టులు పెట్టిన కేసులో మారుతిరెడ్డిని సిబిఐ అధికారులు అరెస్ట్ చేసి విజయవాడ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మారుతిరెడ్డి కుటుంబసభ్యులు రెండవమారు సజ్జలను పార్టీ కార్యాలయంలో శుక్రవారం కలిశారు.

ఎంజిఎం మైదానంలో షెడ్ల తొలగింపు

షెడ్లు తొలగిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాత వార్త : మహాత్మాగాంధీ మున్సిపల్ క్రీడామైదానంలో వున్న కూరగాయ లవ్యాపారుల షెడ్లను శుక్రవారం మున్సిపల్ అధికారులు తొలగించారు. మంగళవారం జరిగిన మున్సిపల్‌కౌన్సిల్ సమావేశంలో ఎంజిఎం మైదానంలో వున్న షెడ్లను తొలగించి ప్రజలకు ఇబ్బందిలేకుండా చూడాలని పలువురు కౌన్సిలర్లు సమావేశంలో డిమాండ్ చేసిన క్రమంలో అధికారులు షెడ్లను తొలగించారు.

నిరసన, పెనుగులాట, బలవంతపు అరెస్టు మధ్య డ్రైనేజీ తవ్వకం..!

-ఉరవకొండ బైపాస్‌లో మరోమారు ఉద్రిక్తతకు దారి తీసిన డ్రైనేజీ సమస్య

డ్రైనేజీ తవ్వుతున్న జేసీబీను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న ప్రైవేటు భూమి యజమానులను నిలువరిస్తున్న పోలీసులు

ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : ప్రైవేటు భూమి యజమానుల నిరసన, పెనుగులాట మధ్య పోలీసుల బలవంతపు అరెస్టులతో ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పట్టణ బైపాస్‌లో డ్రైనేజీ తవ్వకం చేపట్టి గత వారం రోజులు నలుగుతూ వస్తున్న మురుగునీటి సమస్యను పరిష్క రించింది. వివరాల్లోకి వెళితే... తమ భూమిలో అక్రమంగా కల్వర్టును నిర్మించడమే కాకుం డా పెద్ద డ్రైనేజీను ఏర్పాటు చేశారని ప్రైవేటు భూమి యజమానులు వారం రోజుల క్రితం కల్వర్టును ధ్వంసంచేసి డ్రైనేజీను పూడ్చి వేసిన విషయం తెలిసిందే.ఈ క్రమంలోనే భూమి యజమానులపై పోలీసులకు పిర్యాదు చేసి శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్ సిబ్బంది సమక్షంలో ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్, ఈఓఆర్‌డీ జి.దామోదర్‌రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత పారిశుద్ధ్య కార్మికులతో బైపాస్ రోడ్డుకు చేరుకున్నారు. తొలుత ప్రైవేటు భూమి యజమానులు ఏర్పాటు చేసిన హెచ్చరికల బోర్డును కార్మికులు తొలగించి జేసీబీతో డ్రైనేజీ తవ్వడానికి ఉపక్రమించగా భూమి యజమానులు అడ్డుకునే ప్రయత్నం చేయగా సీఐ,పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రైవేటు భూమిలో రోడ్డు కోసం వదిలిన భూమి గుండా రెండు జేసీబీలతో డ్రైనేజీను తవ్వేసి ప్రధాన రోడ్డుపై మురుగు చేరకుండా మళ్లించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.బ్రహ్మయ్య, రూరల్ సీఐ బి.శేఖర్, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, వార్డు సభ్యులు వశికేరి మల్లికార్జున, చేజాల ప్రభాకర్, వైసీపీ నాయకులు యం.బసవరాజు, ఎస్.తిప్పయ్య, ఏ.సి.ఎర్రిస్వామి, మూలగిరిపల్లి ఓబన్న, వడ్డే ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

భూమి యజమానులను బలవతంగా అరెస్టుచేసి జీపులో తరలిస్తున్న దృశ్యం

గంజాయి అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుయువత నాయకులు దృశ్యం

వుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : గంజాయి సాగు రవాణాను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని, తెలుగుయువత నాయకులు విమర్శించారు. శుక్రవారం నగర పంచాయతీలోని ప్రశాంతి గ్రామ్‌లో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహఖ కార్యదర్శి ఆంబులెన్స్ రమేష్‌తో పాటు నాయకులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి ప్రదేశ్‌గా మారుస్తున్నారని, దీని వెనుక వైసిపి నాయకుల హస్తం ఉందన్నారు. దేశవ్యాప్తంగా 7.50 లక్షల గంజాయి ఇటీవల పట్టుబడితే అందులో ఎపిలోనే రెండు లక్షల కేజీలు దొరికిందని, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో తన నివేదికలో వెల్లడించిందన్నారు. టిడిపి హయాంలో సమర్థవంతంగా గంజాయిని అరికట్టడం జరిగిందన్నారు. నిరుద్యోగ సమస్య అధికమై యువత మత్తుకు బానిసవుతూన్నరని, ఇంత జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దీని వెనుక వైసిపి గంజాయి మాఫియా ఉందన్నారు. దేశంలోనే రాష్ట్ర ప్రభుత్వ పరువు మంటకలుస్తోందని, ఇప్పటికైనా సిఎం తగు చర్యలు తీసుకొని గంజాయి అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా మీడియా కో ఆర్డినేటర్ సురేంద్రయాదవ్, పార్లమెంట్ యువత కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్రిమెంట్‌లో మోసం చేశారని కార్మికుల ఆందోళన

ఫ్యాక్టరీ ముందు ఆందోళన చేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : మమ్ములను యాజమాన్యం మోసం చేసిందని మండలంలోని ఐహెచ్‌పి (ఇండియన్ హ్యూమన్ ప్రైస్) పరిశ్రమ ముందు శుక్రవారం కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నెలసరి వేతనంపై కార్మికులతో చర్చించి అగ్రిమెంట్ చేసుకునే ఆనవాయితీ వుందని అయితే గత రెండు ఏళ్ల క్రితం అగ్రిమెంట్ జరిగినప్పుడు రెండేళ్లకు సంబంధించి అగ్రిమెంగ్‌పై సంతకాలు చేశామని సెప్టెంబర్ 30కి గడువు ముగిసి నూతనంగా వేతనంపై చర్యలు జరపాల్సి వుండగా అగ్రిమెంట్ 2023 సంవత్సరం వరకు చేసినట్లు చెబుతున్నారని అగ్రిమెంట్ ఆంగ్లంలో వుండడంతో తాము సంతకాలు చేసి మోసపోయినట్లు తెలుస్తోంది. కొత్త అగ్రిమెంట్ చేయాల్సిందేనని గత నాలుగు రోజులుగా సమ్మెలో వున్నామని ఇక ఈ రోజు గేటు ముందు ఆందోళన చేయాల్సి వచ్చిందన్నారు. తమ సమస్యను పరిష్కరించకపోతే సమ్మె నోటీసు ఇచ్చి ఆందోళనకు దిగుతామని వారు పేర్కొన్నారు.

యాజమాన్యం తీరుపై సిఐటియు ఖండన : నిరక్షరాస్యులుగా వున్న కార్మికుల చేత ఇంగ్లీష్‌లో వున్న అగ్రిమెంట్‌పై సంతకాలు చేయించుకున్న ఐహెచ్‌పి యాజమాన్యం తీరును సిఐటియు చిలమత్తూరు మండల కమిటీ ఖండించింది. కార్మికులకు ఆనవాయితీ ప్రకారం హక్కులు కల్పించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల సిఐటియు కార్మికులకు మద్దతుగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు.

ఆదాయం చేకూర్చే సర్వీసులను కొనసాగిస్తూ డిపో తరలి పోకుండా చూడండి

- ఉద్యోగులు ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే తిప్పేస్వామికి ఆర్టిసి ఉద్యోగులు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మడకశిర టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : మడకశిర డిపో నుంచి వివిధ ప్రాంతాలకు గత కొంత కాలంగా తిరుగుతూ ఆదాయం తెచ్చి పెడుతున్న బస్సు సర్వీసులను యధావిధిగా కొనసాగించాలని ఎమ్మెల్యే తిప్పేస్వామికి ఎన్ఎంయు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ నాయకులు రామకృష్ణ, ముద్దప్ప, కరియప్ప తదితరులు మాట్లాడుతూ.. మడకశిర డిపో నుంచి వివిధ రూట్లలో తిరుగుతున్న బస్సులను ఉన్నఫలంగారద్దు చేసి డిపోకు రోజుకు 50వేల రూపాయలపైగా నష్టాన్ని చేకూరుస్తున్నారని ఉద్యోగులు వివరించారు. ముఖ్యంగా పుట్టపర్తి జిల్లా రీజనల్ మేనేజర్ డిపోలో ఉన్న బస్సులను కేవలం మడకశిర నియోజకవర్గ పరిధిలోనే తిప్పుకోవాలని ఇతర డిపోల పరిధిలోనికి మీ బస్సులు వెళల్కఊడదని తెలియజేస్తూ అనేక సర్వీసులను రద్దు చేశారని దీని మూలంగా ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. మడకశిర డిపో నుంచి కర్నూలు, అనంతపురం, పెనుకొండ ప్రాంతాలకు అనేక సర్వీసులు నడుపుతుండగా గత నెల నుంచి వీటిని రద్దు చేయడంతో ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందులు కలగజేసారన్నారు. మడకశిర డిపో అభివృద్ధి గురించి ఏ మాత్రం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. కావున ఈ విషయంలో ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి వెంటనే జోక్యం చేసుకుని పుట్టపర్తి జిల్లా రీజనల్ మేనేజర్ వ్యవహరిస్తున్న తీరులో మార్పు తీసుకు వచ్చేలా చూడడంతోపాటు రద్దు చేసిన బస్సులను పునరుద్ధరింప చేసి డిపో తరలి పోకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి వెంటనే ఆర్టిసి రీజనల్ మేనేజర్‌కు ఫోన్ చేసి తమ మడకశిర డిపోలో ఎందుకు గతంలో తిరుగుతున్న సర్వీసులను రద్దు చేశారు. కావున వెంటనే ఆ సర్వీసులను పునరుద్ధరించి వివిధ ప్రాంతాలకు కొత్త బస్సులు ఏర్పాటు చేయాలని, ప్రయాణికులు రావడం లేదని బస్సులో రద్దు చేయడం ఎంత వరకు సమంజసమని ఆర్ఎంను ప్రశ్నించారు. డిపోకు ఏ మాత్రం నష్టం కలిగించినా మీపై మీ శాఖ ఉన్నతాధికారులకు,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని పోయి కఠిన చర్యలు తీసుకుంటామని పుట్టపర్తి ఆర్టిసి రీజనల్ మేనేజర్ పట్లఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేశారు. స్తానిక డిపోలోనే ఉద్యోగుల సహాయ సహకారాలు తీసుకుని బస్సులను నడిపించి డిపోను లాభాల బాటకు తీసుకురావాలని రీజనల్ మేనేజర్‌కు ఎమ్మెల్యే తిలియజేశారు.

నామమాత్రంగా సర్వసభ్య సమావేశం

సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

వుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం నామమాత్రంగా జరిగింది. శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి అధ్యక్ష తన జరిగిన ఈ సమావేశానికి పలువురు టిడిపి కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. సమస్యలపై అధికార పార్టీ కౌన్సిలర్లే అధికారులను నిలదీశారు. ఎన్నిసార్లు సమావేశంలో చెప్పినప్పటికీ సమస్యలు పరిస్కార కావడం లేదని కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, సాయిగీత, సూర్యగౌడ్‌లు పేర్కొన్నారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, వీధిదీపాలు సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. దసర సందర్భంగా దేశవిదేశాలకు చెందిన భక్తులు, పర్యాటకులు పుట్టపర్తికి వస్తారని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. వీధిలైట్లు పలుచోట్ల వెలగడం లేదన్నారు. టిడిప ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి మాట్లాడుతూ, ఇటీవల కురిసిన వర్షాలకు పలు రహదారులు దెబ్బతిన్నాయని, వాటిని వెంనటే మరమ్మత్తు చేయించాలని డిమాండ్ చేశారు. కమీషనర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం సిబ్బందికి వస్త్రాలు పంపిణీ

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

నూతన వస్త్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

దసర దుర్గాష్టమి పర్వదినాలను పురస్కరించుకొని పుట్టపర్తిమున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం నందు పనిచేస్తున్న 34మంది కార్మికులకు టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. శుక్రవారం మున్సిల్ కార్యాలయం ముందు ఈ నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమీషనర్ వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, కార్మికులకు నూతన వస్త్రాలను ఈ పండుగ సమయంలో పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. రెండు రోజుల క్రితం 80 మంది పారిశుద్ధ్యం కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం పట్ల దాతను అభివర్ణించారు. సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ, బాబా ఆశీస్సులతో తన వంతు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్, రమేష్, హరి, సురేష్, సాయిప్రసాద్ కార్మికులు పాల్గొన్నారు.

ఎంఆర్‌ఓ కార్యాలయం పునురుద్ధరణ పనులు

తహశీల్దార్ కార్యాలయ భవనంలో పూజ నిర్వహిస్తున్న దృశ్యం

రొద్దం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయ భవనాల పై కప్పు నుంచి పెచ్చులూడి సిమెంటు మట్టి పడుతుండేది. వివిధ సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుదారులు, అలాగే అక్కడ విధులు నిర్వహించే రెవిన్యూ సిబ్బంది అధికారులు ఇబ్బందుపడ్డారు. రొద్దం తహశీల్దార్‌గా అనంతచారి, రెవిన్యూ సిబ్బంది అలాగే విధులు నిర్వహిస్తున్నారు. అయితే తహశీల్దార్ అనంతచారి ప్రత్యేక చొరవ చూపి తహశీల్దార్ కార్యాలయ భవనాలకు మరమ్మతులు చేసి సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు, విధులు నిర్వహించే సిబ్బందికి ఇబ్బంది పడుతున్నారని ప్రజా ప్రతినిధులకు తెలియజేశారు. దీంతో ప్రజా ప్రతినిధులు సహకారం అందించడంతో పెచ్చులూడి పడుతున్న తహశీల్దార్ కార్యాలయంలోని భవనాలకు పునరుద్ధరణ పనులు చేయించడానికి కృషి చేశారు. దీంతో రొద్దం తహశీల్దార్ కార్యాలయం నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయంగా మార్చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అనంతచారి, దంపతులు శుక్రవారం తెల్లవారుజామునే 4 గంటలకే బ్రహ్మ మూర్తాన తహశీల్దార్ కార్యాలయంలోని భవనం నందు పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి స్థానిక సర్పంచు రూప ఎంపిపి చంద్రశేఖర్, మారుతిరెడ్డి, రాజారెడ్డి, కె.పి శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ భవనాల పునరుద్ధరణకు కృషి చేసిన ప్రజా ప్రతినిధులకు తహశీల్దార్ అనంతచారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు సహకారంతో అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు ఇలా 200 మందికి భోజన ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ప్రజలు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

సీయం జగన్ రాక్ష పాలనతోనే రాష్ట్రం అతలాకుతలం

- ప్రజా పోరుయాత్రలో బిజెపి నాయకులు

మాట్లాడుతున్న బిజెపి నాయకులు

రొద్దం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాక్ష పాలన కొనసాగిస్తు న్నారని.. దీంతో రాష్ట్ర లో అన్ని వర్గాల ప్రజలు, అధికారు లు చాలా ఇబ్బంది పడుతు న్నారని.. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలను ప్రజలకు తెలియజేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావటానికి బిజెపి పార్టీ ఆదేశాల మేరకు పోరుబాటు నిర్వహిస్తున్న బిజెపి పార్టీ నాయకులు పేర్కొన్నారు. బిజేపి చేపట్టిన ప్రజా పోరుయాత్రలో భాగంగా శుక్రవారం రొద్దం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించామని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యసాయి జిల్లా ఇంచార్జ్ జి చంద్రమౌళి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులు పెనుకొండ నియోకవర్గ ఇంచార్జ్ జిఎం. శేఖర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం పిఎయంఏవై పథకం కింద రాష్ట్రంలోని పేద ప్రజలకు బియ్యం మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన పథకాలను పేర్లు మార్చి తండ్రి వైఎస్ఆర్ పేరు పెట్టి మారుస్తున్నాడని మండి పడ్డారు. ఇలాంటి ప్రభుత్వానికి 2024 జరుగు ఎన్నికల్లో తగిన గుణపాఠంచెప్పాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షులు వేణుగోపాల్, సీనియర్ నాయకులు గంగాధర్, మహాదేవ్, ఈ పన్ టి. రవిశంకర్,ఎం తిప్పేస్వామి, రాజు, నాగేంద్రర్‌రెడ్డి, చిక్కప్ప, నారాయణరెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

వచ్చే నెల 2న అమరాపురం యూత్

03ATP30.qxd:03ATP30.qxd 01/10/22 11:20 PM Page 1

హైకోర్టు ఆదేశాలు బేఖాతరే...ఎస్సీ కమీషన్ ఆదేశాలు బేఖాతరే...!

న్యాయం కోసం మూడు నెలలుగా బీసీ హాస్టల్ దళిత మహిళా వార్డెన్ పోరాటం - న్యాయం చేయకపోగా స్పికింగ్ ఆర్డర్ జారీ చేసిన వైనం - ఇదీ ఉమ్మడి జిల్లాలోని సంబంధిత శాఖ ఉన్నతాధికారుల తీరు - నేడు ఎస్సీ కమీషనర్ ఛైర్మెన్ డా.విక్టర్ ప్రసాద్ జిల్లాకు రాక

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఆమె ఒక దళిత మహిళా వార్డెన్. బదిలీల్లో అర్హత ఉండి అన్యాయం జరిగిందని న్యాయం కోసం మూడు నెలలుగా పోరాటం చేస్తోంది. ఆఖరికి హైకోర్టును ఆశ్రయిస్తే కోర్టు తీర్పు కూడా ఆమెకు అనుకూలంగా ఇచ్చింది. ఎస్సీ కమీషనర్ ఛైర్మెన్ కూడా ఉమ్మడి జిల్లాలోని సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ రెండు సార్లు ఉత్తర్వులు జారీ చేశారు. కానీ నేటికి ఆ దళిత మహిళా వార్డెన్‌కు న్యాయం జరగకపోవడం గమనార్హం. జూన్ 28వ తేదీ అనంతపురం నగరంలోని సిపివో ఆఫీస్‌లో సంక్షేమ శాఖల ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ వార్డెన్లకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహించారు. సీనియార్టీ జాబితాలో అప్పట్లో ముదిగుబ్బ బీసీ బాలికల ప్రీ మెట్రిక్ హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్న సులోచన రెండవ స్థానంలో వుంది. ఆమె కౌన్సిలింగ్‌లో అనంతపురం పట్టణంలో గిల్డాఫ్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న బీసీ బాలికల ప్రీ మెట్రిక్ హాస్టల్ (క్లియర్ వెకెన్సీ)కి ఆప్షన్ ఇచ్చింది. అయితే ఆమెను కోరుకున్న స్థానానికి కాకుండా శ్రీ సత్యసాయి జిల్లాలోని కొత్త చెరువు బీసీ బాలికల ప్రీ మెట్రిక్ హాస్టల్‌కు బదిలీ చేస్తూ అనంతపురం జిల్లా కలెక్టర్ పేరుతో బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులు చూసిన ఆమె బదిలీల్లో తనకు అన్యాయం జరిగిందని గ్రహించి న్యాయం చేయాలని బీసీ వేల్ఫేర్ డీడీని కలిసి అర్జీ ఇచ్చింది. ఆ జిల్లా నుంచి ఎంత మంది వెళ్తారో అంతే మంది ఈ జిల్లాకు రావాలని కొత్త జిల్లా కలెక్టర్ చెప్పారని, అందువలన తాను ఏమి చేయలేనని ఆ డీడీ వార్డెన్‌కు చెప్పింది. దీంతో ఆ వార్డెన్ కొత్త జిల్లా కలెక్టర్‌ను కలిస్తే...కోర్టుకు వెళ్ళు అని చెప్పినట్లు ఆమె తెలిపింది. ఆ తర్వాత అనంతపురం జిల్లా కలెక్టర్‌ను కలిసినా కూడా న్యాయం జరగలేదు. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. కోర్టు కూడా ఆమెకు అనుకూలంగా తీర్పు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వుల ఆధారంగా బీసీ వేల్ఫేర్ డీడీ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్‌కు ఫైల్ పంపించగా దానిని తిరిగి అనంతపురం జిల్లా కలెక్టర్ కు పంపించడం జరిగింది. ఆ ఫైల్‌ను కలెక్టర్ పరిశీలించి ఆ వార్డెన్‌కు స్పికింగ్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత బాధితురాలు ఏపి రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మెన్‌కు అర్జీ ఇవ్వడం జరిగింది. దానికి ఛైర్మెన్ స్పందించి ఆమె కోరుకున్న చోట పోస్టింగ్ ఇవ్వాలని రెండు జిల్లాల కలెక్టర్లను ఆదేశిస్తూ సెప్టెంబర్ 20వ తేదీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ వార్డెన్‌కు న్యాయం చేయాలని మొదట్లో కూడా ఆ ఛైర్మెన్ రెండు జిల్లాల కలెక్టర్లను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ దళిత మహిళా వార్డెన్ బదిలీల్లో కోరుకున్న హాస్టల్ నేటికి క్లియర్ వెకెన్సీగానే వుంది. అయినా కూడా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఆమెకు నేటికి న్యాయం చేయక పోవడాన్ని చూస్తే సంబంధిత శాఖ ఉన్నతాధికారులు హైకోర్టు ఉత్తర్వులను, ఎస్సీ కమీషన్ ఛైర్మెన్ ఉత్తర్వులను ఏంత మాత్రం గౌరవిస్తున్నారో అర్థం చేసుకో వచ్చు

హైకోర్టు ఉత్తర్వులు

ఎస్సీ కమీషన్ ఛైర్మెన్ జారీ చేసిన ఉత్తర్వులు

బాధిత మహిళ వార్డెన్ సులోచన

నేడు జిల్లాకు ఎస్సీ కమీషన్ ఛైర్మెన్ రాక ః ఏపి రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మెన్ డా.విక్టర్ ప్రసాద్ అక్టోబర్ 1వ తేదీ అనంతపురం జిల్లాకు వస్తున్నారు. 2వ తేదీ కూడా జిల్లాలోనే వుండి స్థానికంగా జరిగే కార్యక్రమాల్లో పాల్గొనునున్నారు. ఆ ఛైర్మెన్‌ను బీసీ హాస్టల్ దళిత మహిళా వార్డెన్ సులోచన కలవనుంది. ఆ తర్వాత అయినా ఆమెకు న్యాయం జరుగుతుందా? లేదా? అన్నది తెలియాల్సి వుంది.

న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం ః బాధిత దళిత మహిళా వార్డెన్ సులోచన – సినియార్టీ జాబితాలో తాను రెండవ స్థానంలో వుండి తాను కోరుకున్న అనంతపురం బీసీ బాలికల ప్రీ మెట్రిక్ హాస్టల్ నేటికి క్లియర్ వెకెన్సీగానే వుంది. న్యాయం కోసం కలెక్టర్లను, బీసీ వేల్ఫేర్ అధికారులను కలిసినా నాకు న్యాయం జరగలేదు. ఆఖరికి హైకోర్టుకు వెళ్ళితే కోర్టు కూడా తనకు అనుకూలంగానే ఉత్తర్వులు ఇచ్చింది. అయినా కూడా న్యాయం జరగలేదు. పైగా నాకు స్పికింగ్ ఆర్డర్ ఇచ్చారు. రెండు సార్లు ఎస్సీ కమీషన్ ఛైర్మెన్‌ను కలిసి అర్జీ ఇస్తే ఛైర్మెన్ స్పందించి న్యాయం చేయాలని ఒకసారి, ఆమె కోరుకున్న చోట ఆర్డర్ ఇవ్వండి అని రెండవ సారి రెండు జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. అయినా కూడా నాకు న్యాయం జరగ లేదు. శనివారం జిల్లాకు వచ్చే ఎస్సీ కమీషన్ ఛైర్మెన్‌ను మరొకసారి కలిసి అర్జీ ఇస్తాను. అప్పటికి న్యాయం జరగకపోతే, జరిగేవరకు న్యాయ పోరాటం చేస్తాను.

స్పికింగ్ ఆర్డర్ ఇచ్చిన మాట వాస్తవమే ః బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బు కోటారి

బదిలీల్లో అన్యాయం జరిగిందని చెబుతున్న బీసీ హాస్టల్ వార్డెన్ సులోచనకు జిల్లా కలెక్టర్ స్పికింగ్ ఆర్డర్ ఇచ్చిన మాట వాస్తవమే. బదిలీలకు సంబంధించి కలెక్టర్ ఛైర్మెన్ కాబట్టి కలెక్టర్ ఏ విధంగా ఆదేశాలిస్తే ఆ విధంగా ముందుకెళ్తాం.

దంచర్ల కుటుంబానికి అండగా తెలుగు దేశం పార్టీ

- తెలుగు దేశం పార్టీ రాష్ట్రఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు

శింగనమల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మండల పరిదిలోని నాగలగుడ్డం గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు దంచర్ల ఆంజినేయులు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్రఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం ఎస్. రాజు, అనంతపురం తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణ మూర్తి గోరట్లమారుతి నాయుడుతో కలిసి శుక్రవారం వారి కుటుంబ సభ్యలను పరామర్శించారు. అనంతరం మండల కేంద్రంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ భార్య పాముకాటుకు గురవడం తో ఆమెను వారు పరామర్శించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ.. ధైర్య ంగాఉం డాలని తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. వారి వెంట తెలుగు దేశం పార్టీరాష్ట్రఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సాకే అనిల్‌కుమార్, పెరవలి సర్పంచు రాజు, పెద్దనాగముని, దండు విజయ్‌కుమార్, కోయగూర పెద్దన్న, వెంకటరాముడు, చెంద్రాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ, చిరంజీవి, చిన్ననాగముని, దేవేంద్ర, లక్ష్మినారాయణ, ముని స్వామి, ప్రశాంత్‌కుమార్, సుదీర్, నల్లయ్య, శ్రీనివాస్‌నాయక్, సుదర్శన్ నాయక్, చంద్రానాయక్, ఎరిస్వామి, దాల్ వీరనారాయణ, శంకర్, బోయ సుధాకర్, అంజి, రవి, ఫకృద్దీన్, హరి తదితరులు పాల్గొన్నారు.

దంచర్ల కుటుంబ సభ్యులను ఓదార్చు తున్న ఎంఎస్.రాజు

పాముకాటుకు గురైన మహిళను పరామర్శిస్తున్న టీడీపీ నేతలు

శ్రీసంగమ్మ దేవాలయంలో బోనగిరి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు, అన్నదానం

సేవే మనిషికి శ్రీరామరక్ష సమాజంలోని ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలి,బోనగిరి కుటుంబ సభ్యులు.

అనంతపురం రూరల్,సెప్టెంబర్30ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామంలో నివసించే బోనగిరి కుటుంబ సభ్యులు శ్యామల చంద్రశేఖర్‌రెడ్డి,చౌడేశ్వరి మహానందరెడ్డి,మమత నారాయణరెడ్డి,శోభ వరప్రసాద్‌రెడ్డి, గత 3 సంవత్సరాలుగా దసరా ఉత్సవాలలో భాగంగా మొదటి వారంలోనే శ్రీసంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు దేవాలయంలో అన్నదాన కార్యక్రవాలు నిర్వహిస్తు సేవా కార్యక్రమాలు చేస్తు జిల్లాలోని ప్రజలు,రాజకీయ నాయకులు,అధికారుల మనస్సులలో చోటు పొందడం జరిగింది.అందులో భాగంగా మొదటీ వారం శ్రీసంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి అన్నాదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని బోనగిరి కుటుంబ సభ్యులు శ్యామల చంద్రశేఖర్‌రెడ్డి,చౌడేశ్వరి మహానందరెడ్డి,మమత నారాయణెండ్డి,శోభ వరప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా నవరాత్రుల ఉవ్సవాలలో భాగంగా మొదటీ వారంలో శ్రీసంగమ్మ దేవాలయంలో బోనగిరి కుటుంబానికి చెందిన సభ్యులు అందరు ప్రత్యేక పూజలు నిర్వహించి అదే రోజు దేవాలయంలో గత 3 సంవత్సరాలుగా అన్నదానంతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సమాజం లో ఎంతో మంది ధన వంతులు ఉన్నారని అంటు వంటీ వారు సమాజంలో తల్లిదండ్లు లేని పేద పిల్లలకు, ఎవరు లేని వృద్దులకు మనకు ఉన్న వాటిలో ఎంతో కొంత సహాయ సహకారాలు అం దిస్తే అదే వారికి శ్రీరామ రక్ష అవుతుందన్నారు. సేవా కార్యక్రమాలకు మా వంతు సహాయంగా ఎప్పుడు ముందు ఉండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తు దేవాలయంలోను,ఆనాద ఆశ్రయాలలోను అన్న దానం, కుటుంబ జీవనం గడవడం కష్టంగా ఉన్న పేద కుటుంబాలకు ఆర్థిక,నిత్య వసర సరుకులు పంపిణీలాంటి సేవాలతో ముందుకు నడవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోనగిరి కుటుంబ సభ్యులుశ్యామల చంద్రశేఖర్‌రెడ్డి,చౌడేశ్వరి మహానందరెడ్డి,మమత నారాయణరెడ్డి,శోభ వరప్రసాద్‌రెడ్డి, చైతన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీసంగమ్మ దేవాలయంలో భోజనం అందిస్తున్న బోనగిరి కుటుంబ సభ్యులు

బిసి రిజర్వేషన్ ఆధ్యుడు బిపి మండల్ వారి విగ్రహ ఏర్పాటు దిమ్మను ధ్వంసం చేయడం దారుణం - తెలుగు దేశం పార్టీ బిసి సెల్ నాయకులు డిమాండ్

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

బిసిలకు రిజర్వేషన్లను అమలు చేయాలని పోరాడి విజయవం సాధించిన అరాధ్యుడు బిందెశ్వరి ప్రసాద్ మండల్ విగ్రహం ఏర్పాటుకు ఆటంకం కలిగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని నిరసవిస్తూ అనంతపురం నగరంలో స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట తెలుగు దేశం పార్టీ బిసి సెల్ అనంతపురంపార్లమెంట్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య నేతృత్వంలో ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా టిడిపి బిసి సెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి దాసరి శ్రీధర్, చంద్రశేఖర్ యాదవ్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకట్ నారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దేవళ్లమురళీ, గాండ్ల కార్పోరేషన్ మాజీ చైర్మన్ విశాలాక్షి, తెలుగు మహిళ రాష్ట్రప్రధాన కార్యదర్శి స్వప్న, టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామిదాస్, టిడిపి అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, తెలుగు మహిళ నగర అధ్యక్షురాలు విజయశ్రీ, టిఎన్‌టి యుసి జిల్లా అధ్యక్షులు మేకల వెంక టేష్‌గౌడ్, టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి సైపుద్దీన్ తదితరులు మాట్లాడు తూ.. రాష్ట్రప్రభుత్వం బిసిలపై కక్ష సాధింపు చేయడం సరికాదని బిసిలకు రిజర్వేషన్ల అమలు చేయాలని అప్పటి పార్లమెంట్ సభ్యులు బిపి మండల్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. మహోన్నతమైనటువంటి వ్యక్తుల విగ్రహాలను కూల్చడం సరికాదని హెచ్చరించారు. గతంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని కూడా కూల్చడం, ప్రజలకు అవసరమైన ప్రజా వేదికను కూల్చడం వైకాపాకి పరిపాటిగా మారిందన్నారు. బిసి సోదరులంతా వైకాపా అధికార అహంకారానికి పాతరేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ బిసి సెల్ అనంతపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మినరసింహులు, నగర అధ్యక్షులు గోపాల్‌గౌడ్, అధికార ప్రతినిధి బండి పరుశురాముడు, నగర ప్రధాన కార్యదర్శి వడ్డే సుంకన్న, జిల్లా నాయకులు గంగవరం బుజ్జి, బెస్త నారాయణస్వామి, గోసుల సుబ్బయ్య, వెంకటేష్, తెలుగు మహిళలు వోభ, వెంకట్‌లక్ష్మి, తెలుగు యువత నగర అధ్యక్షులు బొమ్మినేని శివ, రాయలకొండయ్య, దూదేకుల గౌస్‌పీరా, షౌకత్, రఫిక్, నాగన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

కామ్రేడ్ పెద్దక్క 3వ వర్ధంతి సంతాప సభ

అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

ప్రజా గాయకురాలు స్త్రీ విముక్తి సంఘటన నాయకురాలు కామ్రేడ్ ఎస్.పెద్దక్క 3వ వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి శ్రామిక భవనంలో సి.రహంతుల్లా ఖాన్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కామ్రేడ్ పెద్దక్క చదువు రాకపోయినా ప్రజాగాయకురాలుగా స్త్రీ విముక్తి సంఘటన నాయకురాలుగా అనంతపురం జిల్లా నుంచి శ్రీకాకులం వరకు ఎన్నో సభల్లో ఎన్నో సమావేశాల్లో పెద్దక్క పాడుతూ ఉండేదన్నారు. పార్టీ పట్ల విశ్వసనీయత చాలా గొప్పగా ఉండేదన్నారు. అలాంటి కార్యకర్తలు కమ్యునిస్టు పార్టీకి ఎంతో అవసరమని అన్నారు. విప్లవ కమ్యునిస్టు పార్టీ చీలికలైన సందర్భంలో కూడా కొంత మంది ప్రలోభ పెట్టిన చివరి ఊపిరి ఉన్నంత వరకు కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి రాజకీయ విధానాలను అలవర్చుకుని చివరి వరకు నిలబడటం అనేది చాలా గొప్ప విషయమన్నారు. కామ్రేడ్ పెద్దక్క స్ఫూర్తితో జిల్లాలో కళారంగాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సంతాప సభ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, నాయకులు నాగభూషణం, ఎఐఎఫ్‌టియు (న్యూ) నాయకులు హామీ వలి, కసాపురం ఆంజినేయులు స్త్రీ విముక్తి సంఘటన నాయకురాలు మల్లేశ్వరి, నాయకులు దప్పు నాగభూషణం, ప్రమీళ, భూదేవి, శ్రీలక్ష్మి, పెద్దక్క, కూతురు నాగలక్ష్మి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయిల్పాడ్ హమా లీలు, రజక నగర, ఎమ్మెస్ నగర్ కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

దివంగత కామ్రేడ్ పెద్దక్కకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శ్రీ అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనం..!

దేవి నామం..పరమ పవిత్రం..! - రోజుకో అవతారంలో అమ్మవారి దర్శనం

ఆత్మకూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఆత్మకూరు మండలం పి,యాలేరు గ్రామంలో శరన్నవరాత్రుల సందర్భంగా శుభకృత్ నామ సంవత్సరం ఆశ్విని మాసం శరత్ ఋతువు దక్షిణాయాన శుక్రవారం తెల్లవారుజామునుండే అర్చకులు అమ్మవారికి అభిషేకం,మహా మంగళ హారతి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.శుభ నక్షత్ర విశాఖ నక్షత్రం అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆత్మకూరు మండలంలోనే మెదటి సారిగా పి,యాలేరు గ్రామంలో యన్నం శ్రీలత, ఆంథోనిరెండి,గ్రామపెద్దల ఆధ్వర్యంలో కనీవిని ఎరుగని రీతులో శరన్నవరాత్రి వేడుకలను వైభవంగా జరిగేందుకు సంకల్పించారు.

గ్రామంలో శిథిలమైన అద్భుత శివాలయం చూచి కలత చెంది పునర్నిర్మాణానికి శ్రీలత అంతోనిరెడ్డి నడుం బిగించింది.గ్రామస్తులందరూ ఆమెకు తోడుగా ఉండడానికి ముందుకు వచ్చారు.ధార్మిక ఆలోచనలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడానికి తపన చెందుతున్న శ్రీలత అంతోనిరెడ్డి మొట్టమెదటిగా గ్రామంలో శరన్నవరాత్రి వేడుకలకు శ్రీకారం చుట్టారు.దుర్గాదేవి ప్రతిమను తెప్పించి గ్రామం పొడువునా విద్యుద్దీపాలంకరణతో అలంకరిం పజేసి, అనంతపురం నుంచి ప్రతి రోజు పురోహితులను రప్పించి దుర్గామా తకు పూజలు చేయిస్తున్నారు. టీటీడి వారిని సంప్రదించి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయించడమే గాక,భజన బృందాలను వివిధ గ్రామాలనుంచి రప్పించి భజనలు చేయిస్తున్నారు.వివిధ గ్రామాల ప్రజలు ఈ వేడుకలును చూడడానికి తరలి వస్తుండడం విశేషం. అమ్మవారిని దర్శించుటకు వచ్చు భక్తులకు, కళాకారులకు భోజన సదుపాయం శ్రీలత అంతోనిరెడ్డి కల్పిస్తున్నారు.

అన్నపూర్ణదేవి గా అమ్మవారు

తులసి వనంలో గంజాయి మొక్క జగన్ - తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకన్న

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

తులసీ వనంలో గంజాయి మొక్క జగన్ అని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకన్న ఫైర్ అయ్యారు. శుక్రవారం స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. గతంలో ఆంధ్రప్రదేశ్ అన్న పూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉండేది అప్పుడు రాష్ట్ర అభివృద్ధి జరిగింది. రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చాయి. కేంద్రం నుంచి సెంట్రల్ యూనివర్సిటీ కానీ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారు. అదే విధంగా కియా కంపెనీ బెల్ కంపెనీ మన జిల్లాకు ఇతర పరిశ్రమలు వచ్చాయి. అప్పుడు రాష్ట్రంలో దాడులేవు మానభంగాలు, రౌడీఇజం లేదు. అరాచకం లేదు అవినీతి లేదు. అన్న పూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉండేది. ఇప్పుడు గంజాయి డాన్‌గా మారిఓయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, నిరుద్యోగులకు ఉద్యోగం లేదు. యువత విద్యార్థి నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక డ్రింక్స్‌కి డ్రగ్స్‌కి గంజాయికి అలవాటు పడి ఇతర దేశాలకి వెళ్లిపోతున్నారు. దేశంలోనే గంజాయి పట్టుబడ్డ 50 శాతం మన రాష్ట్రం నుంచి ఉండడం ముఖ్యమంత్రి సిగ్గుడాల్సిన అంశం అన్నారు. గంజాయి మత్తు పదార్థాలకు లోనై ఒక ఏడాది 571 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు ఎన్సిర్బ్ నివేదిక వెల్లడించిందన్నారు. ఈ ముఖ్య మంత్రి కళ్లు తెరవాలి మూడేళ్లపాటు సంపాదించింది చాలు ఇకనైనా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించి ఈ రాష్ట్రంలో ఉన్నటు వంటి 30 లక్షల మంది నిరుద్యోగులు, ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిపోతున్నారు. ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. యువత తలుచుకుంటే ఈ ప్రభుత్వాన్ని బొందలో పాతిపెడుతుందని హెచ్చరించారు.

తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకన్న

విద్యార్థులకు గ్రూప్ 1, 2 మెటీరియల్ పంపిణీ

విద్యార్థులకు గ్రూప్స్ మెటీరియల్‌ను అందజేస్తున్న దృశ్యం

ఎస్కేయూ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురంలోని శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగు దేశం పార్టీ (టిడిపి) అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలోగ్రూప్-1, గ్రూప్-2 చదువుతున్న పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా యూని వర్సిటీ విద్యార్థులు వారి సమస్యలుచెప్పుకోవడంతో వారికి ఎల్లప్పుడూ అండగాఉంటానని భరోసా ఇచ్చారు.

పేకాటరాయుళ్లును అరెస్టుచేసిన పోలీసులు

ఆత్మకూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని గొరిదిండ్ల,ముట్టాల గ్రామాల మధ్య గల అటవీ ప్రాంతలంలో పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నామని స్థానిక యస్ఐ శ్రీనివాసులు శుక్రవారం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముట్టాల అటవీ ప్రాంతంలో పేకాట జరుగు తున్నట్లు సమాచారం తెలియడంతో పేకాట స్థావరంపై దాడిచేయడంతో పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని,వారి వద్ద నుండి రూ ఒక లక్ష 58 వేలు రూపాయలు,ఐదు మోటరుసైకిల్స్,మూడు స్మార్ట్‌ఫోన్లు,ఒక కీప్యాడు మొబైల్‌ను స్వాధీనం చేసుకోని,కేసు నమోదు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్లు బాబునాయక్,పెద్దన్న, సురేస్‌నాయక్,వెంకటేసు, నరసింహ, హోమ్‌గార్డు నరసింహాలు, పాల్గొన్నారు.

నాడు-నేడు పనులపై సమావేశం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బూ కొతారి శుక్రవారం తన కార్యాలయంలో సాయంత్రం నాడు-నేడు పనులపై ఏబీసీడబ్ల్యూవోలు, వార్డెన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ...జిల్లాలోని ప్రభుత్వ భవనాల్లోని హాస్టల్స్‌లో నాడు-నేడు ద్వారా విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌళిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. అందువలన ఏఏ హాస్టల్స్‌లో ఎలాంటి పనులు చేయాలో వాటి వివరాలను వెంటనే అందజేయాలన్నారు. మొదటి సారి 50 శాతం హాస్టల్స్‌లో వసతులు కల్పిస్తామని, ఆ తర్వాత మిగిలిన 50 శాతం హాస్టల్స్‌లో వసతులు కల్పిస్తామన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన మంచి వాతావరణం ఏర్పడిందని, అదే వాతావరణం హాస్టల్స్‌కు కూడా రాబోతుందన్నారు. ఈ అవకాశాన్ని వార్డెన్లు సద్వినియోగం చేసుకోవాలని, ఏదైనా సమాచారం కావాలంటే అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఏబీసీడబ్ల్యూవో సుభాషిని, తాడిపత్రి ఏబీసీడబ్ల్యూవో రంగమ్మ, సూపరింటెండెంట్ నాగరత్నమ్మ, వార్డెన్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీడీ ఖుష్బూ కొతారి

తక్షణమే డిమాండ్లను తీర్చండి - ఎల్ఐసి ఏజెంట్లు

అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

లియాఫి, జెఎసి ఆల్ ఇండియా నాయకుల పిలుపు మేరకు ఎల్ఐసి ఏజెంట్స్, పాలసీ దారుల సమస్యల పరిష్కారం కోసం శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అనంతపురంలోని 1, 2 బ్రాంచ్‌ల ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప డివిజన్ జెఎసి నాయకులు ఎస్.తిరుపతయ్య మాట్లాడుతూ.. పాలసీ దారులకు బోనస్‌పెంచాలని, జిఎస్‌టిని ఎత్తి వేయాలని, మెరుగైన సేవలు అందించాలని, లోన్‌పైన వడ్డీని తగ్గించాలని, ఏజెంట్‌లకు గ్రాజిటీ గ్రూప్ ఇన్సురెన్స్‌ను, కమిషన్‌ను పెంచాలని డిమాండ్ చేశారు. జోనల్ నాయుడు వెంకటేశ్వరెడ్డి మాట్లాడుతూ.. నెల రోజుల నుంచి ఏజెంట్లు చేస్తున్న ఆందోళనను ఎల్ఐసి యాజమాన్యం, ఐఆర్‌డిఎ ఏ మాత్రం పట్టించుకోక పోవడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు కె.వెంకటేశులు, నాగరాజరావ్, జగదీశ్వరరెడ్డి, కాటమయ్య, బైరెడ్డి రామచంద్రారెడ్డి, చంద్ర శేఖర్, బాలం భాస్కర్, వేణుగోపాల్, కాకర్ల ధనుంజయ్, గోనుగుంట్ల శ్రీనివాసులు, యాహియా బాబు, బి.వై.నాగిరెడ్డి తదితర ఏజెంట్లు పెద్ద ఎత్తున పాల్

04ATP30.qxd:04ATP30.qxd 01/10/22 11:18 PM Page 1

మహిళల బ్రహ్మరథమే మరోసారి జగనన్నకు పట్టం

- రాష్ట్ర అభివృద్ధి చూడలేక ప్రతిపక్షాలు నోరు వెళ్ళబోసుకుంటున్నాయి - నియోజకవర్గంను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నా..- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువురూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ఆడపడచుల సంక్షేమమే అన్నధ్యేయంతో వెళుతున్న ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మరొక సారి మహిళలు బ్రహ్మరథం పట్టి ముఖ్య మంత్రిగా పట్టం కడతారనిపుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కొనియాడారు. కొత్తచెరువు మండలంలో శుక్రవారం చిన్నమరాజుపల్లి, ఎర్ర పల్లి గ్రామాలలో గడపగడప కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నిర్వహించారు. గంగమ్మఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గడపగడప కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధికారులు, సచివా లయ సిబ్బందితో కలసి గడపగడపకు తిరుగుతూ సంక్షేమ ఫలాలు అందా యా? అర్హులై ఉండి అందకపోయిన వారు ఎవరైనా ఉన్నారా? ఆరా తీశారు. దుద్దుకుంటకు పెద్ద ఎత్తున ప్రజలు ఘనస్వాగతం పలికారు. గడపగడప కార్యక్రమాన్ని ముందుకు సాగించారు. మహిళలు, వృద్ధులు, వికలాంగులు ఇలా ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా మీకు రావాల్సిన పథకాలు అందాయా అంటూ చిరున వ్వుతో పలుకరిస్తూ ముందుకు సాగారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అబి వృద్ధి పథంలో నడుస్తుంటే ప్రతిపక్షాలు వాటిని చూడలేక నోరు వెళ్ళబో సుకుంటూ ఆరోపణలు చేస్తున్నారని, ఇవి దిగజారుడు రాజకీయాలకు నిదర్శ నమన్నారు. నేడు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ వారి అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళుతున్నారన్నారు. గడపగడప కార్యక్రమంలో ఎంతో ప్రతిష్టాత్మకమైందని, ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించేందుకు తాను సిద్ధ ంగా ఉన్నానన్నారు. గ్రామా లలో ప్రతి కాలనీలో రోడ్ల సౌ కర్యం నీటి సౌకర్యంతో పాటు గ్రామ అభి వృద్ధి తన ముందు ఉన్న లక్ష్యాలన్నారు. మీ ఆధారాభి మానాలే తనను ముందుకు నడిపిస్తాయ న్నారు. తెలుగుదే శం పార్టీ హయాంలో ఈ రాష్ట్రాన్ని నిలు వునా దోచు న్నారని, అభివృద్ధి అంతా ఆ పార్టీ నాయకుల జేబుల్లోకే వెళ్ళి ందే తప్ప ప్రజలను పట్టిం చుకున్న పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వనర్ నారేపల్లి జగన్మోహన్ రెడ్డి, ఎంపిపి గాయత్రి రెడ్డప్పరెడ్డి, జడ్పిటిసి గంగాదేవి శంకర్, జిల్లా అడ్వైజరీ అధ్యక్షులు ఆవుతాల రమణారెడ్డి, చైర్మన్ ప్రమీల శ్యాంసు ందర్‌రెడ్డి, ఎంపిటిసిలు సాంబశివారెడ్డి, వడ్డె రామచంద్ర, ఎంపిడిఓ సిద్ధారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ వెంకటరెడ్డి, జెఇ నాగరాజు, కార్యదర్శులు శ్రావణ్, సురేందర్ రెడ్డి, సింగిల్ విండో అధ్య క్షులు తిప్పారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మున్వర్, నాయకులు బండ్లపల్లి మహ బూబ్ బాషా, లోచర్ల రాజారెడ్డి, దాల్మిల్ సూరి, హాస్పిటల్ డైరెక్టర్ సుబ్బారావు, పేయింటర్ కేశవ, గిరి, నాయకులు మటన్‌శంకర్, అంగడి సత్తి, బుల్లెట్ మధు, సింగిల్ విండో అధ్య క్షులు రఘునాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, శివారెడ్డి, సచివాలయ సిబ్బంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే దుద్దుకుంట

అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లీబిడ్డ ఆరోగ్యంపై నిరంతర శ్రద్ధ పెట్టాలి

- శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:

అంగన్‌వాడీ కార్యకర్తలు వారి పరిధిలోని తల్లిబిడ్డల ఆరోగ్యంపై నిరంతర శ్రద్ధ వహించాలని, గర్భవతులకు రక్తహీనత ఉందా?లేదా? బిడ్డ బరువు తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ సూచించారు. శుక్రవారం పుట్టపర్తి మండలంలోని ఎనుములపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచ నలు చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల దగ్గర తీసుకొని కలసి కొద్దిసేపు సరదాగా ముచ్చటించి వారి మానసిక, ఆరోగ్య పరిస్థితి, ఎదుగుదలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మాత శివు మరణాలు అరికట్టడంలో భాగంగా ఏ ఒక్కతల్లీ బిడ్డ చనిపోకుండా చూడా లని, ఇందు కోసం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. తల్లులు గర్భిణీగా ఉన్నప్పటి నుండి డెలివరీ అయ్యేంత వరకు వారిని పర్యవేక్షిస్తూ ఉండాలని, జన్మనిచ్చిన తల్లి మొదటి గంటలోపు ముర్రుపాలు తాపించాలని, ఆరు నెలలపాటు తల్లిపాలు తప్ప వేరే ఇతర పదార్థాలు ఇవ్వకుండా చూడాలన్నారు. ఆరు నెలల నుండి ఇరవై మూడు నెలల వరకు తల్లిపాలతో పాటు పౌష్టికాహారం అందజేసేలా చూడాలన్నారు. మూడు సంవత్సరాల నుండి 5 సంవత్సరాలవరకు మంచి పౌష్టికాహారం అందిం చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణ పథకంను పటిష్టంగా అమలు చేస్తోం దని, ప్రకృతిలో దొరికే ఆకుకూరల గురించి వాటి పోషక విలువల గురించి గర్భి ణీలకు, పాలి చ్చే తల్లులకు అవగాహన కల్పిం చారు. నూతన జిల్లాలో ఇప్పటి వరకు వివిధ కారణాల వల్ల 12 మంది శిశు వులు, నలు గురు తల్లులు మర ణించారని గణాంకాలు చెబుతున్నాయన్నారు. వీటిపై ప్రతి నెలా సమీక్షా సమావేశం నిర్వహించి మరణాలు తగ్గించడానికి పలు చర్యలు చేపడు తున్నట్లు తెలియజేశారు. తల్లులకు ఏదైనా ప్రమాదం అనిపిస్తే వెంనటే వైద్యుల వద్ద చూపించాలని, ప్రతి నెలా వారి ఆరోగ్యంపై పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి బిడ్డ, ప్రతి గర్భిణీ, ప్రతి బాలింతకు సంబంధించిన రికార్డులన్నింటినీ సంబంధిత అంగన్‌వాడీ కేంద్రాలలో, ఎఎన్ఎంల దగ్గర అందుబాటులో ఉంచుకోవాల న్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి రెడ్డిరమణమ్మ, సిడిపిఓ శాంతకుమారి, డాక్టర్ నాగరాజునాయక్, మహేష్, కాంతమ్మ, పరిమళ, అంనగ్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులను దగ్గర తీసుకొని సరదాగా మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

కలెక్టరమ్మా..మీరైనా దయచూడండమ్మా..

- ప్రభుత్వ భూములు సాగుచేసినా కమిటీలో పెట్టనివైనం - లబోదిబోమంటున్న బాధితులు

పుట్లూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

కూలీ, నాలీ చేసుకుంటూ జీవనం చేసేవాళ్ళం, ఒక్క సెంటు కూడా పట్టా భూములు లేని నిరుపేదలం, ఎంతో వ్యయప్రయాసలతో ప్రభుత్వ భూము లు ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటూ అందులో వేసిన పంటలు కూడా పండక, నష్టపోయినా ప్రభుత్వ సాయం అందక తీవ్రంగా అప్పులపాల య్యా ము కానీ ఆ శలు చంపుకోకుండా ఏదేవుడైనా వరం ఇవ్వకపోతారా అన్న కోటి ఆశలతో అప్పో, సప్పో చేసి యదావిధిగా సాగుచేసిన భూముల్లో పంటలు వేస్తూనే వున్నాం. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ భూ ము లు సాగుచేసుకుంటున్న భూమిలేని నిరుపేదలకు అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టాలు మంజూరు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో తమ కోరిక నెరవేరబోతోందన్న గంపెడు ఆశతో అధికారులకు అర్జీలు ఇచ్చాము కానీ అధికారులు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పంటలు వేయలేదని, అనర్హు లుగా గుర్తించారని బాధితులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే మండల లోని చింతకుంట, అర్కటివేముల, మడ్డిపల్లి, కడవకల్లు, చిన్నమల్లేపల్లి, తదితర గ్రామాల్లో భూమిలేని నిరుపేదలు ప్రభుత్వ భూములు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుని పంటలు పండిస్తున్నారు. కానీ ఈ ఏడాది కూడా ముందస్తుగా సేద్యాలు చేసుకుని రబీ సీజన్‌లో పప్పు శగన, ఉలవ పంటలు వేయాలని అలాగే వుంచా రు. కాగా అధికారులు క్షేత్రస్థాం యిలో పరిశీలించి మీరు పంటలు వేయ లేదు మీకు పట్టా మంజూరు చేసేం దుకు అవ కాశంలేదని చెబుతుండడంతో మేము ఎన్నోఏళ్లుగా పంటలు సాగుచే స్తున్నామని గతంలో సాగుచే సిన పంటలను అధి కారులు కూడా పరిశీలించారని మా వద్ద పంటల ఫోటోలు వు న్నాయని విన్న వించినా మా మొర ఆలకించలేదని, ప్రస్తుత ం పంటలు వుంటేనే అర్హులుగా గుర్తిస్తా మని అధికారులు చెబుతుం డడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో వున్నా మని, కలెక్ట రమ్మా మీరైనా చేయం డమ్మా అని నిరుపేదలు అర్థిస్తున్నారు.

గతంలో సాగుచేసిన భూమిలో పంటకు మందుపచికారి చేస్తున్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

ప్రజా పరిపాలనలో నూతనాధ్యయాన్ని లిఖిస్తున్న జగనన్న ప్రభుత్వం

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ప్రజా పరిపాలనలో నూతనాధ్యయాన్ని లిఖించిన ముఖ్యమంత్రి మన జగనన్న అని శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.శుక్రవా రం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సచివాలయం-4 పరిధిలోని గాంధీనగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటిం చారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు ఇంతవరకు ఎన్నోప్రజా ప్రభుత్వలు వచ్చాయి,గొప్ప గొప్ప నాయకులు వచ్చారు,దేశాలు రాష్ట్రాలను పరిపాలించ ారు.వారిలో జగనన్న ఒక్కరే పరిపాలనలో నూతనాధ్యాయాన్ని లికించార న్నారు.సచివాలయాలు,వాలంటరీలు,సంక్షేమ పథకాలు ఇలా ఎన్నో ఉన్నాయ న్నారు.రోజు ఎల్లో మీడియాలో వచ్చే వార్తలను చూడండి గతంలో చంద్రబా బునాయకుడు హయాంలో ఎందుకుకిలా రాయలేదో ఒక్కసారి ఆలోచించి దుష్ట చతుష్టయం పన్నాగాలను అర్థం చేసుకోండని ప్రజలకు తెలిపారు. అనంతరం జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అమ్మ ఒడి,వైయస్సార్ పించన్,వైయస్ఆర్ సున్నావడ్డీ, వైయస్ఆర్ ఆసరా,ఇం టిస్థలాలు,తదితర సంక్షేమ పథకాలగురించి ప్రతి ఇంటిని తిరిగి పథకాలు గురించి అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు వైసిపి నా యకులు ఆలూరి రమణారెడ్డి, ఆలూరి ఎర్రిస్వామిరెడ్డి, జడ్పి వైస్ చేర్మన్ నాగరత్నమ్మ, సర్పంచు పార్వతి,ఎం పిపి సునీత, ఎపిడిఓ తేజోత్స్న ,పూల నారాయణస్వామి, ము త్యాశీనా,పెద్ద కొండయ్య, మనే రి కొండమ్మ పరమేష్, మండల కన్వీనర్ నరేష్, చికున్ నారా యణస్వామి, వైస్ఎంపి పిలు రామ్ గోపాల్, లక్ష్మినారాయణ, బుల్లే నారాయణస్వామి, ఈశ్వరయ్య, బుల్లే రాజ, శేషానం దరెడ్డి, బయప ండ్డి, రంగా, రామ్మోహన్,డీలర్ భాస్కర్, గాంధీనగర్ ప్రసాద్, గార్లదిన్నె జయమ్మ,తోపాటు పలువురు వైసిపి నాయకులు కార్య కర్తలు వివిదశాఖల అధికారులు వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలగురించి వివరిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

అభివృద్ధికి పాటుపడుతాం.. ఎంపీ తలారి రంగయ్య

- ఎంపీ తలారి రంగయ్యను సన్మానించిన శ్రీ అంబాభవాని దేవాలయ కమిటీ

పామిడి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ప్రజాభ్యున్నతికి పాటుపడుతామని అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య పేర్కొన్నారు. దసర శరన్నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా శుక్రవారం పట్టణంలోని శ్రీ అంబాభవాని దేవాలయంకు చేరుకున్న అనంత పురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్యకు ఆయల కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలుకగా అమ్మవారిని దర్శనం, ప్రత్యేక పూజల అనంతరం ఆయనను సన్మానించారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం జగన్మో హన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీసీ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోం దని ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. ఈక్రమంలో ఎంపీ తలారి రంగ య్యను కలిసిన ఏడిసిసిబి మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు పామిడి -కల్లూరు మద్యనున్న పెన్నానదిపై రహదారిని నిర్మాణానికి నిధులను మంజూరు చేయించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపిఆర్ డ్యాం నుండి బారీగా నీటిని విడుదల చేయటంతో పెన్నానదిపై రహదారి పూర్తిగా ధ్వంసమైందని వెంటనే రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు విన్న వించటం తో తక్షణం స్పందించిన ఎంపీ తలారి రంగయ్య ఆర్‌అండ్‌బి ఎస్ఈతో చర్చించి రహదారిని నిర్మించాలని ఆదేశించటం అం దుకు వారు రూ.3.15 కోట్లు నిధులను మంజూరు చేస్తూ ఉత్త ర్వులను జారీ చేయటం సంతో షించదగ్గ విషయం అన్నారు. ఈకార్యక్రమంలో పామిడి వైస్ ఎంపీపీ కాయల మహేష్, ఎంపీటీసీ సభ్యులు మజ్జిగ రాజశేఖర్, వైసీపీ నాయకులు జోజోడే కుమార్, శివ రాథోడ్, లక్ష్మినారాయణ, శ్రీ అంబాభవాని దేవాలయ కమిటీ చైర్మెన్ ముకు ందరావు, సభ్యులు శ్రీనివాస రావు, జగని రవి, కొండా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ తలారి రంగయ్యను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

రాష్ట్రంలో ప్రజా సంక్షేమం నడుస్తోంది

మడకశిరటౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన సాగుతోందని స్థానిక ఎమ్మెల్యే తిప్పే స్వామి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ ప్రాంగ ణంలో వైఎస్ఆర్ చేయూత మూడవ విడత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే ఇచ్చిన హ్యామీల న్నింటినీ ఒకొక్కటిగా నెరవేర్చారని తెలిపారు. ఇందులో భాగంగానే మహిళ లకు ఇచ్చిన వైఎస్ఆర్ చేయూత హ్యామీ పథకం గత మూడు సంవత్స రాలుగా నిర్వరామంగా కొనసాగుతోందని, దీంతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది సీఎం జగన్‌పట్ల పూరిత సంతృప్తితో ఉన్నారన్నారు. ఇలాం టి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక చంద్రబాబునాయుడు జగన్‌పై ఆరోపణలు చేస్తున్నారని దీనిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని చంద్రబాబుకు హజతవు పలికారు. ఈ కార్యక్రమంలో కుంచిటిగ వక్కలిగ కార్పోరేషణ్ చైర్మ న్ డాక్టర్‌నళిని రంగేగౌడ్, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్లు బిఎల్ రామకృష్ణ, ఎంపిపి కవిత సత్యనారాయణ, జడ్పిటిసి మూర్తి, సరో జమ్మ, మున్సిపల్ చైర్మన్ లక్ష్మినరసమ్మ, జయ రామ్, ఏడిసిసి బ్యాంకు డైరెక్టర్ కారుణ్య రాజశేఖర్, వైస్‌చైర్మన్ రామచంద్రారెడ్డి, మా జీ ఎంపిపి బజ్జప్ప, సర్పంచులు దేవ్లానాయక్, ఆర్మీమూ ర్తి, రంగనాథ్, కరియన్న, కౌన్సిలర్లు నాగేంద్ర, విక్రమ్, డీలర్లు నగేష్, గోపి, జిల్లేడుకుంట మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

టౌన్‌బ్యాంకుకు మరింత గుర్తింపు తేవాలి - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

.టౌన్ బ్యాంకు అభివృద్ధి చేసిమరింత గుర్తింపు తేవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ వీధిలోగల 115 సంవ త్సరాలుగల టౌన్ బ్యాంకు కమిటీకి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విచ్చేశారు. తొలుత టౌన్ బ్యాంకు కార్యదర్శి సుధీర్‌కుమార్‌రెడ్డి అధ్యక్షునిగా బం దారు ఆదినారాయణ, డైరెక్టర్లుగా సి.రమేష్‌బాబు వాయల్పాడు ఇనాయ తుల్లా చేత ప్రమాణ స్వీకారం చేయించి, పదవీ బాధ్యతలు సంతకాలు చేయించారు. అనంతరం ఎమ్మెల్యే శుభాభినందన శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి బ్యాం కు ఖాతాదారులు, పట్టణ ప్రముఖులు కౌన్సిలర్లు, బంధు మిత్రులు గజమాల తో కమిటీని ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మా ట్లాడుతూ.. ఈ టౌన్ బ్యాంకు 1907లో ప్రారంభించబడి నేటికి 115 సంవ తసరాలు పూర్తి చేసుకుని, డిపాజిట్ల రూపంలో 47 కోట్లు, రుణాలను అంది వ్వడంలో 30 కోట్లు, ప్రతి సంవత్సరం నూరు కోట్లు టర్నోవర్ ఉం డడం నిజంగా అభినందనీయమని తెలిపారు. బ్యాంకు పురోగతికి ఉప యోగపడే విధంగా అందరూ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు కార్యదర్శి సుధీర్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్లు పెను జూరు నాగరాజు, బాగ్యలక్ష్మి, కోఆప్షన్‌మెంబర్ భూశెట్టి రామ కృష్ణ, కౌన్సిల ర్లు స్వర్ణలత, చింతా మురళీ, రమాదేవి, గజ్జల శివ, మాసపల్లి సాయికు మార్, కుండా చౌడయ్య చందమూరి నారాయణరెడ్డ, చంత మారుతి, నాయ కులు ఉడుముల రామచంద్ర, సుభాష్ బాషా, రమణ తదితరులు పాల్గొన్నారు.

బిసిల ద్రోహి ముఖ్యమంత్రి జగన్

- విగ్రహం ఏర్పాటలోనూ రాజకీయమా..? - తండ్రి విగ్రహాలు పెట్టి రాజకీయం చేశారు - బిసి మండల్ విగ్రహ ఏర్పాటు దిమ్మె తక్షణమే నిర్మించాలి - శ్రీ సత్యసాయిజిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారథి - నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టిన తేదేపా శ్రేణులు

పెనుకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

బిసిల ద్రోహి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బికె. పార్థసారథి ధ్వజమెత్తారు. గుంటూరులో బిపి మండల్ విగ్ర హ ఏర్పాటు కోసం నిర్మించిన దిమ్మెను మున్సిపల్ అధికా రులు తొలగించినందుకు నిరసనగా శుక్రవారం బికె ఆధ్వర ం లో తెలుగు దేశం నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఎన్టీఆర్ విగ్రహ్యానికి పూలమాలవేసి నివాళుల ర్పించి ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్‌కు చేరుకున్నారు. అంబేద్క ర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్ బీసిల ద్రోహి, ము ఖ్యమంత్రి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బికె మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ విగ్రహ దిమ్మె ను మున్సిపల్ అధికారులు ఏకపక్షంగా, నిరంకు శంగా కూల్చి వేయడం బాధాకరమన్నారు. ఈ ఘటన జగన్‌రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యకు నిదర్శన మన్నారు. బిపి మండల్ జీవితం మొత్తం ప్రజా సమస్యల పరిష్కారం కోసమేనని ప్రకటించి వ్యక్తిగతంగాఎటువంటిరాజకీయ ఫలితాలను ఆశించని ధీరుడన్నారు. అలాంటి మహామీనయుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించే ందుకు సిద్ధమైతే అధికారాన్ని అడ్డం పెట్టుకుని కూల్చి వేయడం సిగ్గు చేటన్నా రు. విగ్రహ ఏర్పాటులోనూ రాజకీయం చేయడం జగన్‌కు తగునా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి తన తండ్రి విగ్రహాలను ఏర్పాటు చేసి రాజకీయంచేశాడని ఆయన గుర్తు చేశారు. దేశంలో 52 శాతం జనాభా ఉన్న బిసిల జీవితాల్లో వెలుగు నింపిన బిపి మండల్ విగ్రహం రాజకీయాల కోసం, కూల్చి వేతలకు జగన్‌రెడ్డి సిగ్గుప డాలన్నారు. తక్షణమే మండల్ విగ్రహ దిమ్మెను పునరుద్ధరించి విగ్రహ ఏర్పా టుకు సహకరిచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి కమిటీ నా యకులు రంగయ్య, బిసి సాధికార కమిటీ నాయకులు గిరిధర్‌గౌడ్, మాజీ ఎంపిపిలు కేశవయ్య, మునిమడుగు వెంక టరాయుడు, రాంపురం సర్పంచు శ్రీణివా సులు, మాజీ సింగిల్ విండో అధ్య క్షులు లక్ష్మినారా యణ ండ్డి, రఘువీరా చౌదరి, మండల పార్టీ కన్వీనర్ సిద్ద య్య, టౌన్‌కన్వీ నర్ రవిశం కర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు వాల్మీకి గాయత్రి అనయసూయ, రామ లింగ, త్రివేంద్రనాయుడు, మునిమడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టిన తేదేపా శ్రేణులు

మాట్లాడుతున్న బికె.పార్థసారథి

నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయం - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయమనిరాప్తాడు ఎమ్మెల్యే తోపుద ర్తిప్రకాష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో వైఎస్ ఆర్ చేయూత కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 25 సంవత్స రాలుగా పరిటాల కుటుంబం అభివృద్ధి చేసింది శూన్యమని ఐదు ఎకరాలు నుంచి వెయ్యి ఎకరాలకు ఎదిగి అదే అభివృద్ధి అనుకుంటున్నారని విమర్శించారు. పరిటాల కుటుంబం 25 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసినప్పుఇకీ నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని తాను మూడు సంవత్సరాల లోనే రూపాయి ఖర్చు లేకుండా పేరూరు డ్యాం కు నీళ్లు తెచ్చామని అలాగే రామగిరి బంగారు గనులు తెరపించ బోతున్నా మని అలాగే హంద్రీనీవా ద్వారాప్రతి చెరువుకు నీటితో నింపుతున్నా మని దీంతో రైతులు పంటలు పండించుకుని సంతోషంగాఉన్నారన్నారు. నియోజ కవర్గంలో ఐదు వేల బోర్లు వేసేందుకు 10 కోట్ల రూపాయలు సొంత నిధులు ఖర్చు పెట్టనున్నట్లు తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి కుల మతాలకు పార్టీలకు అతీ తంగా సంక్షేమ పథకాలు నేరుగా అం దిస్తున్నారని అన్నారు. వైఎస్ఆర్ చే యూత 1691 మంది మహిళలకు 3, 17,06,250 కోట్ల మెగా చెక్కును మహిళలకు ఎమ్మెల్యే అనంత జేశారు. ఈ కార్యరకమంలో ఎంపిడిఓ లక్ష్మినా రాయణ, తహశీల్దారు జీవి ప్రసాద్, ఈఓఆర్డి అనిల్‌కుమార్, మండల వైకా పా కన్వీనర్‌మా మిళ్లపల్లి అమర్ నాథ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు వల గొండ భాస్కర్, జడ్పిటిసి మారుతిప్రసాద్, ఎంపిపి భాగ్యమ్మ, వైస్‌ఎంపిపి బోగే నరసింహారెడ్డి, సొసైటీ డైరెక్టర్‌కర్రా రామలింగారెడ్డి, ఎంపిటిసిలు కృష్ణారెడ్డి, పూజారి రత్నమ్మ, చిన్నచెరువన్న, సర్పంచులు దాసిరెడ్డి, బాలరా జు, నామాల పద్మావతి, నారాయణరెడ్డి, మన్నల మురళీ, మండల నాయ కులు గంగుల సుధీర్‌రెడ్డి, ప్రభాకర్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సహకారంతో నగరాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతున్నాం

- అన్ని వర్గాల సక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ప్రజలందరి సహకారంతో అనంతపురం నగరాన్ని ఆదర్శ వంత నగరంగా తీర్చి దిద్దుతున్నామని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొ న్నా రు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్‌లో స్థానిక కార్పోరే టర్ హరితతో కలిసి ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ స్థానికంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేవ మే లక్ష్యంగా సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకే తెస్తున్నా రన్నారు. పరిపాలనను చేరువ చేయాలన్న సంకల్పంతో వార్డు వాలెంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని నేడు ఇతర రాష్ట్రాలు కూడా వార్డు వాలెంటీర్ సచివాలయ వ్యవస్థను తమ రాష్ట్రాలలో అమలుచేసేందుకు అధ్యయనం చేస్తుండటం ముఖ్యమంత్రి వైఎస్